నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
సోమవారం | 02 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

ఆర్యవైశ్య సంఘం సంగారెడ్డి నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పట్టణంలో నూతనంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తోపాజి అనంత కిషన్ పాల్గొనగా ఎన్నికల అధికారిగా చీకోటి దయాకర్ గుప్తా వ్యవహరించారు. ఏకగ్రీవంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమిటీ 2024 నుంచి 2026 వరకు కాల పరిమితి ఉంటుందన్నారు. నూతన అధ్యక్షులుగా కొంపల్లి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా నామ భాస్కర్ గుప్త, కోశాధికారిగా అమెటి భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎం. పూర్ణచంద్రశేఖర్ గుప్తాలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పి.కృష్ణమూర్తి, పుల్లూరి ప్రకాష్, మేడం రాధాకృష్ణ, రాచర్ల ప్రసాద్, ఆమెటి మహేందర్, రాజయ్య, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

విద్యా సంస్థలకు సెలవు

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

నవతెలంగాణ-సంగారెడ్డి



భారీ వర్షాల నేపథ్యంలో నేటి ప్రజావాణి కార్య క్రమం రద్దుతో పాటు విద్యాసంస్థలకు సెలవు ప్రక టించినట్టు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. నేడు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు అప్రమ త్తంగా ఉండాలన్నారు. చెరువులు, కుంటలు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నందున అందరి శ్రేయస్సు దృష్ట్యా విద్యాసంస్థలకు సెలవు ప్రకటి స్తున్నట్లు, ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసిన ట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమని ంచాలన్నారు. భారీ వర్షాల దృష్ట్యా అత్యావ సరం అయితే తప్ప ఎవరు బయటికి రావొద్దని.. ప్రజల రక్షణ కోసం అధికార యంత్రాంగం నిరంతరం శ్రమిస్తున్నదని, ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి, సీఎస్
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలతో సమీక్ష

నవతెలంగాణ-సంగారెడ్డి/సిద్దిపేట కలెక్టరేట్

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అ అప్రమత్తంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి సూచించారు .డీ.జీ.పీ డాక్టర్ జితేందర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్‌లు, పోలీస్ కమిషనర్‌లు, ఎస్పీలతో వరద ప్రభావిత పరిస్థితులను ఆదివారం సమీక్షించారు.ఒక్కో జిల్లా వారీగా ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ, చేపడుతున్న సహాయక చర్యల గురించి ఆరా తీశారు. మరో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ఎక్కడ కూడా ప్రాణనష్టం సంభవిం చకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకు ండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా రెస్క్యూ బృందాలను సిద్ధంగా ఉంచాలన్నారు. అధికారులు అందరూ క్షేత్రస్థాయిలోనే ఉంటూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షి ంచాలని, భారీ వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టేంత వరకు అనుక్షణం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడైనా ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకుంటే తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, అవసరమైన పక్షంలో రాష్ట్రం నుంచి సహాయక బృందాలు పంపిస్తామన్నారు.ఎన్డీఆర్ఎఫ్ బృందాల వచ్చే వరకు వేచి చూడకుండా, పోలీసులు, ఫైర్ సిబ్బంది సేవలను వినియో గిస్తూ ప్రాణనష్టం వాటిల్లకుండా చూడాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 26 ప్లాటూన్ల పోలీస్ బలగాలు అందుబాటులో ఉన్నాయని సూచించారు. చేపల వేటకు, ఈత సరదా కోసం చెరువులు, కుంటలు, రిజర్వాయర్ల వద్దకు ఎవరూ వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ సిబ్బందిచే నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితి ఉత్పన్నమైనా, సమర్ధవంతంగా ఎదుర్కొనేలా అన్ని శాఖల అధికారులు, సిబ్బందిని సమాయత్తం చేయాలన్నారు. ప్రస్తుత సమయంలో ఎవరు కూడా సెలవుల్లో వెళ్లకుండా, పూర్తి అప్రమత్తతో విధులు నిర్వర్తిం చేలా చూడాలన్నారు. వర్ష ప్రభావిత జిల్లాలలో పాఠశా లలకు సెలవు ప్రకటించాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస చర్యలు చేపట్టాలన్నారు. లో లెవల్ వంతెనలు, కాజ్ వే లపై నుండి నీరు ప్రవహిస్తున్న మార్గాల గుండా వాహనాల రాకపో కలను నిషేధిస్తూ, ఇతర ప్రాంతాల మీదుగా దారి మళ్లించాలని సూచించారు. చెరువులు, కుంటలు, వాగులు తెగిపోకుండా ముందస్తు అప్రమత్తతో కూడిన చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. తాగునీటి



సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ వరద పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని హితవు పలికారు. లోతట్టు ప్రాంతాలు, కల్వర్టులు, చెరువుల వద్ద ప్రత్యేకంగా భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని, ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికార యంత్రాంగం సమర్ధవంతంగా పని చేయాలని సూచించారు.

జాన్ వేస్లీ మృతి పట్ల మాజీ మంత్రి సంతాపం

నవ తెలంగాణ-సిద్దిపేట



విశ్రాంత ఉపాధ్యాయుడు, తెలంగాణ ఉద్యమ కారుడు జాన్ వేస్లీ గుండె పోటుతో మృతి చెందడం పట్ల మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, సంతాపాన్ని తెలియజేశారు. ఉపాధ్యాయునిగా తన ఉద్యోగ ధర్మంతో పాటు, సామాజిక సేవలో భాగస్వామ్యం అయ్యే వాడని, పేదలకు సేవ చేయడంలో ముందున్నారని, జాన్ వేస్లీ చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్న ఉద్యమ కారుడు వేస్లీ అన్నారు. బీఆర్ ఎస్ పార్టీకి, తనకి వ్యక్తి గతంగా ఎంతో ఆత్మీయత ఉందని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి బాధాకరమని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

తపస్ ఆధ్వర్యంలో గురువందన కార్యక్రమం



నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో వ్యాస పూర్ణిమ పురస్కరించుకొని స్థానిక ఎస్ఎస్ గార్డెన్‌లో గురువందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాస్థాయిలో విశిష్ట సేవలు అందించిన 78 మంది ఉపాధ్యాయులను గుర్తించి వారిని ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు మాట్లాడుతూ వారి చిన్నతనంలో వారికి చదువులు నేర్పిన గురువులను స్మరించుకొని గురువుల గొప్పదనం గూర్చి కొనియాడారు. గత ప్రభుత్వం కులాల వారిగా గురుకులాల ఏర్పాటు చేసిందని ప్రస్తుత ప్రభుత్వం కూడా గురుకులాల ఏర్పాటుకు బడ్జెట్లో సుమారుగా రూ.5000 కోట్లను కేటాయించిందని గుర్తు చేస్తూ వాటిని ప్రస్తుత ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడానికి కేటాయించినట్లయితే ప్రభుత్వ పాఠశాలలు ఎంతో ఉన్నతంగా తయారవుతాయన్నారు. ప్రధాన వక్తగా పాల్గొన్న డా. భాస్కర్ యోగి మాట్లాడుతూ గురువుల పరంపరను గుర్తు చేస్తూ గురువుల ఔన్నత్యాన్ని చాటి చెప్పే విధంగా ఉపాధ్యాయులు పనిచేయాలన్నారు. మామిడి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు, ఉపాధ్యాయుల అభ్యున్నతికి కృషి చేయడానికి ఎలాంటి కార్యక్రమాలు చేపట్టడానికైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయ సమస్యల పైన అనేక పోరాటాలు చేసిన సంఘంగా తపస్‌కి ఎంతో మంచి పేరు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దత్తాత్రి, మరెల్లి అడివప్ప, రాష్ట్ర సహ కోశాధికారి భాస్కర్ దేశ్, రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బసవరాజు, రాష్ట్ర ప్రశిక్షణ కన్వీనర్ సునార్ రమేష్ రాష్ట్ర సాంస్కృతిక సహకన్వీనర్ నరసింహారెడ్డి, జిల్లా బాధ్యులు వివిధ మండలాల బాధ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ జేసీ నాయకులు డిమాండ్ చేశారు. జేఏసీ పిలుపుమేరకు సంగారెడ్డి పట్టణంలో ఐబి నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ, నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ సంగారెడ్డి జిల్లా నాయకులు జావిద్ అలీ, డి వైద్యనాథ్, బి. సాయిలు, సయ్యద్ సాబీర్, రామచందర్‌లు మాట్లాడుతూ పెన్షన్ గ్యారంటీ లేని సిపిఎస్ విధానం వెంటనే రద్దు చేయాలని, పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ పథకం ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు ఎంతో నష్టం వాటిల్లుతుందన్నారు. భారీ ర్యాలీలో జేఏసీ రాష్ట్ర నాయకులు వై.అశోక్ కుమార్, టి. లక్ష్మారెడ్డి, పి. చంద్రశేఖర్, చంద్రశేఖర్, జిల్లా నాయకులు కే.అశోక్, సంతోష్, రామచందర్, రవీందర్, శ్రీనివాస్, మల్లేష్ వందల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లు పాల్గొన్నారు.

ఆవును రక్షించే ప్రయత్నంలో రైతు మృతి

నవతెలంగాణ-కోహెడ



మండలంలోని రామచంద్రపుర్ గ్రామంలో ఓ రైతు కెనాల్‌లో పడిన తన ఆవును రక్షించబోయి ప్రమాదవశాత్తు మునిగి మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం తోటపల్లి నుంచి గౌరవెల్లికి వెళ్లే ప్రధాన కాలువ రామచంద్రపుర్ గ్రామం మీదుగా వెళ్తుంది. ఈ ప్రధాన కాలువ ప్రక్కన బొబ్బుల కనకా రెడ్డి (60) అనే రైతుకు చెందిన వ్యవసాయ బావి ఉంటుంది. వ్యవసాయ బావి వద్ద ఉన్న పశువుల కొట్టంలో కట్టేసి ఉంచిన ఆవు తెంపుకొని కెనాల్‌లో పడింది. దానిని కాపాడడానికి రైతు కాలువలోకి దిగాడు. కెనాల్‌లో ఉన్న నీటితోపాటు వరద నీరు కూడా ఎక్కువగా ఉండడంతో పాటు, ఆవును కాపాడబోయి ప్రమాదవశాత్తు కాలువ అడుగున గల నీటి బుడదలో రైతు కూరుకుపోయి బయటకు రాలేక ఊపిరాడక మృతి చెందారు. కనకారెడ్డి కాలువలో దిగినప్పుడు కొందరు రైతులు చూసి గ్రామస్తులకు చెప్పారు. కాలువ వరదలో కొట్టుకపోయారని మొదట వెతికారు. మృతదేహం బురదలో చిక్కుకుపోయిందని చూసి బయటకు తీశారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని హుస్నాబాద్‌కు పోస్టుమార్టం పంపినట్లు పోలీసులు తెలిపారు.

రాచన్న స్వామి ఆలయానికి భక్తుల తాకిడి

నవతెలంగాణ-కోహీర్



శ్రావణ మాసం ఉత్సవాల్లో భాగంగా ఆఖరి ఆదివారం కావడంతో రాచన్న స్వామి ఆలయానికి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అభిషేకం, అన్నపూజ, ఆకుల పూజ, కంట్యం పూజ సత్య నారాయణ వ్రతం, ఉమా మహేశ్వర వ్రతం, రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

సీఐటీయూతోనే కార్మికులకు రక్షణ

యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్

ఐఎన్‌టీయూసీ, బీఎంఎస్ నుంచి సీఐటీయూలోకి భారీగా చేరికలు

నవతెలంగాణ-రామచంద్రాపురం



సీఐటీయూతోనే కార్మికులకు రక్షణ లభిస్తుందని.. మెరుగైన వేతన ఒప్పందాలు జరుగుతాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే.మల్లికార్జున్ అన్నారు. రామచంద్రాపురంలోని శ్రీ బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం తోషిబా పరిశ్రమ కార్మికుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ అధ్యక్షులు, సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు జే మల్లికార్జున్ హాజరై మాట్లాడుతూ.. కార్మిక చట్టాల గురించి సీఐటీయూ నాయకులకు మాత్రమే పూర్తిగా తెల్సు అన్నారు. కార్మిక చట్టాలను అమలు చేస్తున్న వాళ్లు సీఐటీయూ సంఘం మాత్రమేనని మిగతా వాళ్లకు కార్మిక చట్టాల గురించి ఏమాత్రం తెలియదన్నారు. కార్మికులకు రక్షణ, భద్రత కేవలం సీఐటీయూనే సాధ్యమన్నారు. మిగతా కార్మిక సంఘాలు యజమాన్యానికి తొత్తులని ఆరోపించారు. ఐఎన్టీయూసీ, బీఎంఎస్ నాయకులు యజమానులకు తొత్తులుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. సెప్టెంబర్ 11వ తేదీన జరుగు పరిశ్రమ కార్మిక సంఘం ఎన్నికల్లో సిఐటీయూ మెజారి టీతో గెలవడం ఖాయమన్నారు. తోషిబా పరిశ్రమ ఎన్నికల్లో చుక్క గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనేక పరిశ్రమలలో చారిత్రాత్మకమైన వేతన ఒప్పందాలను సీఐటీయూ చేసిందన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి మల్లేశం, ఉపాధ్యక్షులు కే.రాజయ్య, యూనియన్ సెక్రెటరీ అనంతరావు, సినర్జీ నాయకులు శాంతారావు, శ్రీనివాసరెడ్డి, తిరుపతి, శ్రీధర్, శ్రీనివాస్, బంగారాజు, లోకేష్, పుల్లమ్ రాజు, వెంకటేశ్వరరావు, నరేష్, ధనరాజ్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో భారీ చేరికలు..

సీఐటీయూ యూనియన్ చేస్తున్న పనులు.. నాయకత్వ లక్షణాలు నచ్చి ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం నాయకులు జాకోబ్, బసవరాజ్, కృష్ణ, ఈశ్వర రావు, శేషు, నారాయణ, ఈమాన్ను, విద్యాధర్ మరియు బీఎమ్ఎస్ నాయకులు, కార్యకర్తలు సీఐటీయూ అధ్యక్షులు మల్లికార్జున్ ఆధ్వర్యంలో సీఐటీయూలోలో చేరారు.


ముగ్గురు పిల్లలకు విషమిచ్చి.. ఉరేసుకుని తల్లి ఆత్మహత్య

ఆర్థిక ఇబ్బందులతో అఘాయిత్యం..

పటాన్‌చెరు పారిశ్రామికవాడలో తీవ్ర విషాదం

- ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ లభ్యం

నవతెలంగాణ-పటాన్‌చెరు





పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో ఆదివారం తీవ్ర విషాదం నెలకొంది. ఇంటి పెద్ద అనారోగ్యం పాలవడం.. దీనికి ఆర్థిక ఇబ్బందులు తోడవడంతో.. తీవ్ర మనస్తాపం చెందిన ఓ తల్లి తన ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తానూ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఈ విషాదకర సంఘ టన సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలంలోని రుద్రారం గ్రామంలో ఆదివారం జరిగింది. సీఐ ప్రవీణ్ రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సదాశివపేట మండలం ఆత్మకూరు గ్రామానికి చెందిన సుధాకర్ కుటుంబం బతుకుదెరువు కోసం కొన్నాళ్ల క్రితం పటాన్‌చెరు మండలం రుద్రారం గ్రామానికి వచ్చి నివాసం ఉంటున్నారు. ఇస్నాపూర్‌లో బైక్ మెకానిక్‌గా సుధాకర్ పని చేసేవాడు. అయితే కాగా గత కొంతకాలంగా ఆయన మద్యానికి బానిసవడంతో రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. దాంతో గత కొన్ని రోజులుగా హైదరాబాదులోని బోయిన్‌పల్లిలో గల ఓ రియాబులేషన్ సెంటర్లో చికిత్స పొందుతున్నాడు. దీనికి తోడు ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టడంతో సుధాకర్ భార్య సువర్ణ (28) తీవ్ర మనస్థాపం చెంది.. శనివారం రాత్రి తన పిల్లలు జస్వంత్(5) కవల పిల్లలు చిన్మయి (1) చిత్ర నాథ్ (1) లకు విషమిచ్చి తానూ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఆదివారం మధ్యాహ్నం కావస్తున్న తలుపులు తీయకపోవడంతో అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ ప్రవీణ్ రెడ్డి ఘటనా స్థలానికి చేరుకొని తలు పులు పగుల కొట్టి లోపలికి వెళ్లి చూడగా విగతజీవులుగా పడి ఉన్నారు. ము గ్గురు చిన్నారులతో కలిసి తల్లి ఆత్మహత్య చేసుకోవడం అందరిని కలిచి వేసింది. ఈ ఘటనతో రుద్రా రం గ్రామ ంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి. ఘటన స్థలం లో సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకొని పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాలను పటాన్‌చెరు ప్రభుత్వ ఆసు పత్రికి తరలించారు. మృతురాలి తండ్రి పండరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి




ఆశా వర్కర్స్‌కు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని.. ఈఎస్ఐ, పీఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్ సీఐటీయూ ఆఫీసులో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.సాయిలు మాట్లాడుతూ.. ఆశా వర్కర్స్ గత 18 ఏండ్ల నుంచి పనిచేస్తున్నా.. నేటికీ కనీస వేతనం లేదన్నారు. రోజురోజుకు పని భారం పెరుగుతుంది తప్పా.. వేతనం పెరగడం లేదన్నారు. ఆశా వర్కర్లుగా స్కీమ్ వర్కర్ల పని చేస్తున్నా. కేంద్ర ప్రభుత్వం కనీసం ఆశా వర్కర్ల వేతనాలు, సమస్యల పరిష్కారం కోసం ఆలోచించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే వేతనాలు ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పి 8 నెలలు గడిచినా.. నేటికీ వేతనాలు పెంచడం లేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని, ఈఎస్ఐ పిఎఫ్ ఉద్యోగ భద్రత కల్పించాలని, వేధింపులు ఆపాలని, ఏ ఎన్‌సి టార్గెట్‌లు రద్దు చేయాలని, స్పుటమి ఆశాలతో తెప్పించే పనిని ఆపాలని, లెప్రసీ, పల్స్ పోలియో సందర్భంగా ఇచ్చే డబ్బులు బకాయిలు వెంటనే చెల్లించాలని, ప్రభుత్వమే రిజిస్టర్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే వేత నాలు పెంచకుంటే మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు వరలక్ష్మి, నాయకులు ప్రశాంతి, వీరమని, పద్మ లావణ్య, విజయలక్ష్మి, సునీత, పార్వతి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- మాజీ మంత్రి హరీశ్ రావు

నవ తెలంగాణ-సిద్దిపేట



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని మాజీమంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహాయక చర్యల్లో ఉండాలని కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండలాల వారీగా చెక్ డ్యామ్‌లు చెరువు లు నిండాయా, మత్తళ్లు దుంకుతున్నాయా.. కూరుస్తున్న వర్షాలపై నాయకులతో మాట్లాడి ఆరా తీశారు. పట్టణ కౌన్సిలర్స్, మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులతో సమన్వయం చేస్తూ సహాయక చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ స్తంభాలతో పాటు పచ్చిగా ఉన్న గోడలకు దూరంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ప్రజలు ఉండకుండా చూడాలని, పాత ఇళ్ల గోడలు కూలిపోతే అధికారుల దృష్టికి తీసుక వచ్చి నష్ట పరిహారం వచ్చేలా చొరవ చూపాలని చెప్పారు. అత్యవసరం అయితే తప్ప అనవసరంగా బయటికి రావద్దని అన్నారు. భారీ వర్షాల ద్వారా ఏమైనా ప్రమాదాలు జరిగినట్లయితే తన దృష్టికి తీసుకరావాలని చెప్పారు. రెవిన్యూ, మున్సిపల్, విద్యుత్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి అధికారులతో సమన్వయం అవుతు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సహాయ సహకారాలు అందించాలన్నారు.

జోగిపేట మున్సిపాల్టీలో పర్యటించిన అధికారులు

ఎడతెరిపిడి లేని వర్షాలకు విరిగిన చెట్లు

కిచెన్నపల్లి వద్ద అదుపుతప్పిన ఆర్టీసీ బస్సు

నవతెలంగాణ-జోగిపేట

రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు ఆదివారం ఉదయం నుంచి బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. వర్షాల కారణంగా చెరువులు కుంటల్లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. ఈ వర్షాలతో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని జోగిపేట ఆర్డీవో పాండు, ఉప తహసిల్దార్ మధుకర్ రెడ్డి, కమిషనర్ తిరుపతి, ఎస్పై పాండు, మున్సిపల్ చైర్మెన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్‌లు సూచించారు. వారితోపాటు కౌన్సిలర్లు ఆకుల చిట్టిబాబు, పట్లోళ్ల రేఖ ప్రవీణ్, రంగ సురేష్, కోరబోయిన నాగరాజు, ఉలవల మాధవి వెంకటేశం, కాంగ్రెస్ నాయకులు చిట్యాల మధులు వార్డుల్లో పురాతన ఇండ్లలో నివాసం ఉన్న వారిని వెంటనే స్థానిక ధర్మశాలకు వెళ్లాలని, భోజన సదుపాయాన్ని ప్రభుత్వమే కల్పిస్తు ందని సూచించారు. వర్షాలకు కూలిపోయిన ఇండ్లను పరిశీలిం చారు. ఈదురుగాలితో వర్షం కురవడంతో రోడ్డుపై చెట్లు విరిగి పడ్డాయి. వర్షాలు కురవడంతో నారాయణఖేడ్ నుంచి



సంగారెడ్డి వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పక్కకు పడిపోయింది. డ్రైవర్ పాండు చాకచకంతో వ్యవహరించడంతో అందులో ప్రయాణిస్తున్న 12 మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వెంటనే అధికారులు అక్కడికి వెళ్లి బస్సును బయటకు తీశారు. వరి, పత్తి పంటలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. సంగుపేట వదల జర్నలిస్టు కాలనీలోకి కూడా వారిద నీరు భారీగా వచ్చి చేరింది. ప్రజలకు ఏమైనా ఇబ్బందులు వస్తే టోల్ ఫ్రీ నెంబర్ 9000012985 నంబర్ కు కాల్ చేయాలని సూచించారు.

'ఎవరెస్టు' కాలుష్యం అరికట్టాలని చేస్తున్న పాదయాత్రకు మద్దతు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఎవరెస్టు పరిశ్రమ వెదజల్లే కాలుష్యాన్ని అరికట్టాలని సదరు పరిశ్రమ నుంచి సనత్‌నగర్‌లోని పీసీబీ హెడ్ ఆఫీస్ వరకుపాదయాత్ర చేస్తున్న అంబేద్కర్ పూలే మహాజన సంఘం రాష్ట్ర యువజన కో కన్వీనర్ కన్న సాయికి వ్యవసాయ కార్మిక సంఘం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. సంగారెడ్డి చౌరస్తాలో వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ తరఫున కన్నసాయికి పూలవాలలు వేసి స్వాగతం పలికారు. అలాగే ఐఐటీ హైదరాబాద్ కంది వద్ద పలువురు ప్రజా సంఘాల నాయకులు సాయికుమార్ పాదయాత్రలో పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా సంగారెడ్డిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు, కందిలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మాణిక్‌లు వేర్వేరుగా మాట్లాడుతూ.. కాలుష్యం వెదజల్లుతూ పంటలను నాశనం చేస్తున్న ఎవరెస్ట్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్, పీసీబీ ఈఈ, పిసిబి, జెసిఈ లకు సమస్యను విన్నవించినా.. ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. కంపెనీ వెదజల్లే కాలుష్య జలాల వల్ల పెద్ద గోపులారం, ఆరుర్, కోనాపూర్,నాగులపల్లి, ఆత్మకూర్ కాలువల గుండా మంజీరాలో కాలుష్య జలాలు కలుస్తున్నయని..



వాటివల్ల జీవమనుగడకు ప్రమాదం ఏర్పడుతున్నదన్నారు. రెండేళ్ల క్రితం పెద్దఎత్తున వర్షాలు కురవడంతో కెమికల్ జలాలు వదిలినప్పుడు ఆత్మకూర్ పెద్దవాగులో చేపలు మృత్యువాత పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్ద గోపులారం గ్రామంలో తాగడానికి ఉపయోగించే బోర్లు కలుషితమవడంతో గ్రామస్తులు మినరల్ వాటర్ కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ విషయాన్ని అనేక సందర్భాల్లో రైతులు, గ్రామ ప్రజలు అధికారులకు విన్నవించినా.. వచ్చి చూసి వెళ్తున్నారే తప్ప సమస్య పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం చొరవ చూపి కాలుష్యాన్ని వెదజల్లే ఎవరెస్టు పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సంగారె డ్డిలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రమే ష్ గౌడ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్య దర్శి కుమార్, కంది వద్ద ఎస్ఎస్‌బి జిల్లా అధ్యక్షులు కర్ణం రవి, సామాజిక ప్రజా సంఘాల నాయకులు పోతురాజు పవన్, అనిల్ బుద్ధ, గైని బసరాజ్, బెలూరి సురేష్ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



పేదలకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు నిర్మాణం చేసి ఇవ్వాలని, కబ్జాదారుల నుండి పేదల సైన్మెంట్ భూములను కాపాడాలని.. వర్షాలతో నష్టపోయిన ప్రజలను తక్షణమే ప్రభుత్వ ఆదుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) సెంటర్ శాఖ మహాసభ సంగారెడ్డిలోని సుందరయ్య భవన్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాణిక్ మాట్లాడుతూ.. ప్రతీ మూడేండ్లకు ఒకసారి జరిగే సీపీఐ(ఎం) అఖిల భారత మహాసభల షెడ్యూల్ విడుదలైందని అందులో భాగంగానే క్షేత్రస్థాయిలో ఉండే శాఖ మహాసభలు జరుగుతున్నాయన్నారు. సమసమాజ స్థాపన ఎర్రజెండా లక్ష్యమన్నారు. పేదలకు కార్మికులకు రైతులకు కష్టజీవులకు అండగా పోరాడేది సీపీఐ(ఎం) ఎర్రజెండా మాత్రమే అన్నారు. పేదలు ఇళ్ల స్థలాల సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నారన్నారు. అద్దె ఇండ్లలో ఉంటూ కిరాయి కట్టలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఎన్నికల సందర్భంగా పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇస్తామని ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. పేద ప్రజలకు ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. గతంలో పేదలకు ఇచ్చిన వందల ఎకరాల అసైన్మెంట్ భూములు పెత్తందారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మోసం చేసి గుంజుకున్నారని.. కబ్జాదారుల నుంచి అసైన్మెంట్ భూములను రక్షించి పేదలకు ఇవ్వాలన్నారు. భారీ వర్షాలతో పెద్ద ఎత్తున పంట పొలాల్లోకి ఇండ్లలోకి వరద నీరు వచ్చే ప్రమాదం ఉన్నదన్నారు. వరదలతో నష్టపోయే ప్రజలకు ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో శాఖ కార్యదర్శిగా మద్దూరి శివకుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి మద్దూరి శివకుమార్ సభ్యులు కోర్మాని సుభాష్ బి.నగేష్ పాల్గొన్నారు.

భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూస్తాం

- పలు వార్డులలో సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో భారీ వర్షాలకు మునిగిపోయిన పలు కాలనీలను ఆదివారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి అన్న ప్రభాకర్ పర్యటించారు. ఇళ్లలోకి, షాపులలోకి నీరు వచ్చిన ప్రాంతాల్లో పర్యటించి భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయనీ తెలిపారు .హుస్నాబాద్‌లో కూడా భారీ వర్షాలు పడడం వల్ల పలు కాలనీల్లోకి వరద నీరు వచ్చిందని తెలిపారు. నియోజకవర్గంలోని పలు మండలాలు, హుస్నాబాద్ పట్టణంలో చాలా మంది ఇళ్లలోకి నీరు రావడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. ఇళ్లలో వంట సామాగ్రి, వస్తువులు , వ్యాపారస్తులు వృత్తిపరమైన సామాగ్రి మునిగిపోయి నష్టం జరిగిందని, భవిష్యత్‌లో ఎంత వర్షం వచ్చినా ఇలాంటి ఇబ్బందులు పునరావృతం కాకుండా ఒక సమీక్షా చేసుకొని చర్యలు చేపడతామన్నారు. వర్షాలు ప్రకృతి పరమైన సందర్భంగా వస్తాయనీ, వర్షం బ్రేక్ ఇస్తూ పడడం వల్ల పెద్దగా నష్టం జరగలేదన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి

సోమవారం | 02 సెప్టెంబర్ 2024 | www.navatelangana.com

25 ఏండ్ల తర్వాత ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-జహీరాబాద్

1999-2000వ బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు 25 ఏండ్ల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జహీరాబాద్ పట్టణంలోని ఆదర్శ విద్యాలయ హైస్కూల్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్కూల్‌లో చదువుకున్న ఆనాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. పాఠశాల స్థాయి రోజులే రోజులని ఆ విలువైనవని.. ఆ రోజులు మళ్ళీ రావని పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ రెడ్డి, యూసుఫ్, దినేష్, విజయ్, చేతన్, శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాజీ ప్రిన్సిపల్ అయ్యప్ప రెడ్డి, అధ్యాపకులు డేవిడ్, అనసూయ, అన్నపూర్ణ, పద్మావతి, శరణప్ప, శ్రీశైలం, అజయ్ ,కిషోర్, దత్తు కుమార్‌లు మాట్లాడుతూ.. 25 ఏండ్ల పూర్వ విద్యార్థులను ఇప్పుడు ఇలా చూస్తుంటే పాత జ్ఞాపకాలు గుర్తుకొస్తున్నా యనిన్నారు.విద్యార్థులందరూ తమ కండ్ల ఎదుట ఉంటే.. ఇప్పటికీ తాము పాఠాలు భోదిస్తున్నట్టే ఉన్నదన్నారు. పూర్వ విద్యార్థులు చిన్న పిల్లల మాదిరిగా ఆటపాటలతో సంతోషంగా గడిపారు. అనంతరం ఉపాధ్యాయులకు పూలమాల శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పుర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

వెంబడించి గాయపర్చిన కుక్కలు



నవతెలంగాణ-కంగ్టి

బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని వీధి కుక్కలు వెంబడించి మరీ గాయపరిచాయి. ఈ ఘటన కంగ్టి మండల కేంద్రంలో ఆదివారం ఉదయం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన స్థానిక శిద్ధేశ్వర ఆలయ కమిటి మాజీ చైర్మెన్ కంతి సుదర్శన్ ఆదివారం రోజున తనఇంటి నుంచి బైక్ పై గ్రామంలోకి వెళ్తున్నాడు. అయితే పెట్రోల్ బంక్ దగ్గర ప్రతీరోజు సుమారు ఇరవై కుక్కలు గుంపుగా ఉంటాయి.. ఆదివారం రోజున ఉండగా వాటి పక్కన నుంచి ఆయన వెళ్లే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో ఆయన బండిని వెంబడించి.. ఆయన్ను తీవ్రంగా గాయపరిచాయి. దాంతో చికిత్స నిమిత్తం ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. కాగా ఇది వర కు కూడా చాలామందిని ఈ కుక్కల గుంపు గాయపర్చాయని స్థానికులు చెబుతున్నారు. పిల్లలను స్కూ లుకు పంపాలంటే భయాందోళనగా ఉన్నదని వాపోయారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

హైడ్రా ఒక 'హైప్'మాత్రమే కావొద్దు



నవతెలంగాణ-జహీరాబాద్

హైడ్రాతో చెరువుల కబ్జాదారులపై.. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడం మంచిదే అని.. కానీ హైడ్రా ఒక 'హైప్' మాత్రమే కావొద్దని.. ఇలాగే కబ్జాదారులందరిపై చర్యలు తీసుకోవాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ నరోత్తం అన్నారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైడ్రా సమగ్ర, దీర్ఘకాలిక ప్రణాళికతో, న్యాయబద్ధంగా సామాన్యులను దృష్టిలో పెట్టుకొని ముందుకెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి కేవలం హైదరాబాద్‌నే కాకుండా రాష్ట్రమంత దృష్టి పెడితే మంచిదన్నారు. జహీరాబాద్ నియోజక వర్గంలో చెరువులను కబ్జా చేస్తూ చెరువులను, నాళాలను కుదిస్తూ, చెక్ డ్యాంలను సైతం ఆక్రమిస్తున్నారన్నారు. పట్టణంలో కూడా కొత్తగా ఏర్పడ్డ వెంచర్ల యజమానులు సైతం నాళాలను కుదించి ఆక్రమించుకొని అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. కోహిర్ మండలం చింతల్‌ఘట్ గ్రామంలోని గుండమ్మ చెరువు, జహీరాబాద్ మండలం ఆనెకుంట గ్రామంలోని చెరువు,అల్గోల్ గ్రామంలో చెక్ డ్యాంలు, జట్టప్ప కుంట, తూముకుంట గ్రామంలోని చిన్నకుంట పెద్దకుంట, పట్టణంలో దోబీ నాళా ఆక్రమణలపై అధికారులకు గతంలో ఎన్నో మార్లు ఫిర్యాదు చేశానా.. పట్టించుకోలేదన్నారు. నాళాలు, కాలువలు ఆక్రమణకు గురవడంతో.. వర్షపు నీరు మొత్తం ఇండ్లలోకి వస్తున్నదన్నారు. కాబట్టి వెంటనే ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమతంగా ఉండాలని ఆర్డీఓ అశోక చక్రవర్తి సూచించారు. వర్షాలతో ఇబ్బంది పడే వారి కోసం సహాయక చర్యల నిమిత్తం ఆదివారం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. ప్రతి ఒక్కరూ వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని.. అత్యవసరమైతేనే బయటకు వెళ్ళాలన్నారు. మరో రెండు రోజులు వర్షాలు ఉన్నందున.. తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తడిసిన కరెంటు స్తంభాలు, విద్యుత్ తీగలు, ఇనుప స్తంభాలకు తాగకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా పిల్లలు,వృద్ధులు బయటకు రాకుండా చూసుకోవాలన్నారు. ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు చెరువుల వద్దకు వెళ్లొద్దన్నారు.. శిథిలావస్థలో ఉన్న ఇళ్ళలో ఉండే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాన్నారు. భారీ వర్షాల దృష్ట్యా అత్యవసర సేవల కొరకు కంట్రోల్ రూమ్ 8074252178ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ మండలం నాయాబ్ తహసిల్దార్ రాజు పటేల్, మాధవరావు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



న్యాల్‌కల్ : ఎడతెరిపిలేని ముసురు భారీ వానలతో పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని న్యాల్‌కల్ తహసీల్దార్ భూపాల్, ఉపతహసీల్దార్ రాజిరెడ్డి సూచించారు. శనివారం రాత్రి మండలంలో 56.2 మిల్లి సెంటిమీటర్ల వర్షపాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. ప్రజలు అవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకి వెళ్లొద్దన్నారు.



కంగ్టి : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ విజయకుమార్ సూచించారు. మరో రెండ్రోజులు భారీ నుండి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థ భవనాల్లో ఉండొద్దని.. విద్యుత్ స్తంభాలు ముట్టుకోవద్దన్నారు. వర్షాల వల్ల ఏదైన ఇబ్బంది ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ హెల్ప్‌లైన్ నంబర్ 8712656760కు సమాచారం ఇవ్వాలన్నారు.

హద్నూర్ ఎస్సైకి పదోన్నతి ఉత్తర్వులు



నవతెలంగాణ-న్యాల్‌కల్

హద్నూర్ ఎస్సై రాము నాయుడుకి సీఐగా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆదివారం ఐజీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో 13 నెలలు రామునాయుడు ఎస్ఐగా విధులు నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అంకితభావంతో విధులు చేపట్టి అందరి మన్ననలు పొందారు. సీఐగా పదోన్నతి పై సంగారెడ్డి జిల్లా ఎస్పీ ఆఫీసుకు బదిలీ అయ్యారు. హద్నూర్‌కు నూతన ఎస్సై త్వరలో రానున్నట్లు సమాచారం.

శిథిలావస్థ గృహం నుంచి చిల్డ్రన్ హెూమ్‌కు తరలింపు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

శిథిలావస్థకు చేరిన ఇంట్లో ఉంటున్న ఓ కుటుంబాన్ని చిల్డ్రన్ హెూమ్‌కు తరలించినట్టు మున్సిపల్ వైస్ చైర్మెన్ దారం శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిజాంపేట గ్రామానికి చెందిన దూదేకుల రిజ్వాన కుటుంబ సభ్యులు నారాయణ ఖేడ్ పట్టణంలోని మంగల్‌పేటలో అద్దెకు ఉంటున్నారు. ఆ గృహం శిథిలావస్థకు చేరినట్టు తమ దృష్టికి తీసుకురావడంతో ఖేడ్‌లోని చిల్డ్రన్ హెూమ్‌కు వారిని తర లించి.. నివాసం కల్పించి, భోజన సదుపాయాలను కల్పించామన్నారు. వర్షం తగ్గేవరకు తగిన సదుపాయాలు కల్పిస్తామన్నారు. పాడుబడ్డ, కూలేందుకు సిద్ధం గా ఉన్న ఇళ్లు ఉంటే వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలన్నారు.విద్యుత్ స్తంభాలు, మోటార్లు, స్విచ్‌లను తడిచేతులతో ముట్టుకోవద్దన్నారు.

భేల్ ఎస్సీ అసోసియేషన్ అధ్యక్షునిగా సురేందర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం లోని భేల్ పరిశ్రమ ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా సురేందర్ ఎన్నికయ్యారు. భేల్ లోని కమ్యూనిటీ సెంటర్లో శనివారం ఎస్సీ అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. మొత్తం 535 సభ్యులు ఉండగా 425 మంది సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అధ్యక్షునిగా ఎన్నికైన సురేందర్ కు 298 ఓట్లు రాగా రెండవ స్థానంలో నిలిచిన రవికుమార్ కు 124 ఓట్లు పోలయ్యాయి. ప్రధాన కార్యదర్శిగా దేవార్జున్ గెలుపొందారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు సురేందర్ మాట్లాడుతూ ఎస్సీ కార్మికుల అభివృద్ధి, హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేస్తానని అన్నారు. అసోసియేషన్ బలోపేతానికి అందర్నీ కలుపుకొని ముందుకు సాగుతానని ఈ సందర్భంగా తెలిపారు.

రహదారిపై కూలిన చెట్లు



నవతెలంగాణ-కోహిర్

రెండ్రోజులగా కురుస్తున్న భారీ వర్షాలకు కావేలి-కోహిర్ మధ్యలో తాండూరు వెళ్లే రహదారిపై ఆదివారం చెట్లు నేలకొరిగాయి. దాంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. స్పందించిన తహసీల్దార్ శంకర్, ఆర్ఐ సత్యనారాయణలు ఆ చెట్టును తొలగించే కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా నారింజ వాగును పరిశీలించారు. మరో రెండు రోజులుగా వర్షాలు ఉన్నందున ప్రజలు ఇండ్లకే పరిమితము కావాలని సూచించారు.

41 రోజుల భవానీ మాత దీక్ష



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నారాయణఖేడ్ మండలంలో 41 రోజుల భవాని మాత దీక్ష ఆదివారం నుంచి నిర్వహించడం జరుగుతుందని పూజ్య శ్రీ సంగ్రామ్ మహారాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ భక్తి శ్రద్ధలతో అమ్మవారి సేవలో ఉండాలన్నారు. గత 19 ఏండ్ల నుంచి ఈ దీక్ష కొనసాగుతున్నదన్నారు. తాండాలో ఎవరు కూడా మద్యం కానీ, మాంసాహారం కానీ తీసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో బంజార సేవాలాల్ సంఘం లిరాథోడ్ దిగంబర్, రమేష్ చౌహన్ గత ఐదేండ్ల నుంచి ఈ అమ్మవారి దీక్ష వేసుకుంటున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో బంజారా సంఘం పెద్దలు కర్ర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పచ్చని పల్లెల్లో ఫార్మా చిచ్చు



- పరిశ్రమల పేరుతో రైతుల సాగు భూములపై సర్వేలు
- 500 మంది రైతులు.. వందల ఎకరాలు కోల్పోతున్నట్టు సమాచారం
- ఇప్పటికే సర్వేలు నిర్వహించిన అధికారులు
- ప్రాణాలైనా ఇస్తాం.. నాలుగు పంటలు పండే భూములను ఇవ్వం
- బాధిత రైతులు

నవతెలంగాణ-జహీరాబాద్

రోజుకో రకంగా దేశ, రాష్ట్రవ్యాప్తంగా వివిధ రకాల పరిశ్రమలతో.. కేంద్ర పెట్టుబడులతో జహీరాబాద్ పేరు మారుమొగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో ఎప్పుడు ఏ రూపకంగా ఏ పిడుగు పడుతుందోనని స్థానిక రైతులు బిక్కుబిక్కుమంటున్నారు. సాగు భూములను ఏ పరిశ్రమ పేరు చెప్పి లాగేసుకుంటారోనని ఆందోళనలో ఉంటున్నారు.

ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో నిమ్జ్ ఏర్పాటుకు 2013 నుంచి భూముల సేకరణ కొనసాగుతూనే ఉంది. మరోవైపు జహీరాబాద్ ప్రాంతంలో ఫార్మా విలేజ్ లైఫ్ స్టైల్స్ హబ్ పేరా 2001 ఎకరాల భూమిని సేకరించేందుకు అధికారులు ప్రణాళికను సిద్ధం చేసింది. అందులో భాగంగా న్యాల్కల్ మండలంలోని డప్పూర్, మల్గి, వడ్డీ గ్రామాల్లో సర్వేలు నిర్వహిస్తున్నారు. దాంతో ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డప్పూరు గ్రామంలో 1326 , ఎకరాల పైచిలుకు భూమి, మల్గి గ్రామంలో 256 ఎకరాల పైచిలుకు, వడ్డీ గ్రామంలో 310 ఎకరాల పైచిలుకు భూమిని సేకరించేందుకు ప్రభుత్వ అధికారులు ప్రణాళిక రచిం చారు. అందుకు అనుగుణంగా ఆయా గ్రామాల్లో సర్వేలు కూడా నిర్వహించి భూముల హద్దులను సైతం గుర్తించినట్లు రైతులు తెలుపుతున్నారు. ఇప్పటికీ సుమారు 500 పైచిలుకు మంది రైతులు భూములను కోల్పోతున్నట్లు సమాచారం.

ప్రస్తుతం అధికారులు గుర్తించిన భూములన్ని మూడు నుంచి నాలుగు పంటలు పండే భూములే ఉండడంతో బాధిత రైతులు లబోదిబోమంటున్నారు. ఈ భూముల్లో కొర్రలు సామలు, ఆలుగడ్డ, అల్లం కూరగాయలు జొన్నలు మినుములు పెసర్లు, కంది, సోయా, పత్తి లాంటి పంటలను సాగు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని.. తమ జీవనాధా రాన్ని లాక్కుంటే.. తామెలా బతకాలను ధీనంగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే జహీరాబాద్ ప్రాంతంలో ఉన్న గ్లోబల్ డ్రాగ్స్ పరిశ్రమతో కోహిర్ మండలంలోని పలు గ్రామాల భూగర్భ జలాలన్నీ కలుషితమైన విషయం తెలిసిందే. ఈ పరిశ్రమ విష వాయువు ద్వారా దిగ్వాల్, చిలుకపల్లి, కవేలి గ్రామాల్లో వాయు, భూగర్భ జలాలు కాలుష్యమై.. అక్కడి ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఎంతోమంది కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతూ మృతిచెందుతున్నారు. ఈ నేపథ్యంలో మరోక పరిశ్రమ వెలుస్తుండడంతో ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

భయపెడుతున్న ఫార్మా కాలుష్య విధ్వంసం..

ఫార్మా కంపెనీలు వస్తే ఆ ప్రాంతమంతా పర్యావరణ విధ్వంసం అవుతుంది. పరిశ్రమల నుంచి అనునిత్యం వదులుతున్న వాయు కాలుష్యంతో ఊపిరి పీల్చుకోవడమే కష్టంగా మారుతుంది. అలాగే కంపెనీల నుంచి నిబంధనలకు విరుద్ధంగా వదిలే కాలుష్య జలాలతో ఆ ప్రాంతంలోని భూగర్భ జలాలు పూర్తిగా కలుషితం అవుతాయి. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతారు. ఇప్ప టికే జిల్లాలోని జిన్నారం, పటాన్చెరు, హత్నూర, కాజీపల్లి, కోహిర్ మండలాల్లో ఉన్న ఫార్మా కంపెనీలతో ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. కాలుష్య నీటిని తాగి ఇటీవలే జిన్నారం మండలానికి చెందిన ఓ యువరైతుకు సంబంధించిన 12 గేదెలు ఒకేసారి మృత్యువాత పడ్డాయని.. అలాంటి కాలుష్యాన్ని ఈ పచ్చటి పల్లెల్లోకి తీసుకురావొద్దని స్థానికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉధృతమవుతున్న ఆందోళనలు..

మంజీరా, సింగూరుకు ముప్పే...!

జహీరాబాద్, ఆందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గం మంజీరా నది చుట్టూ వేసిన మిషన్ భగీరథ పైప్లైన్ల ద్వారా తాగునీరు సరఫరా అవుతున్నది. ఫార్మా సిటీ కనుక ఏర్పడితే డప్పూర్ గుండుగట్టు నుంచి వచ్చే వరద నీరు డప్పురు చెరువులో నిండుతుంది. దాని నుంచి న్యాల్కల్‌వాగు, బీదర్‌వాగు, నక్కలవాగు గుండ చినిగేపల్లి చెరువకు చేరుకుంటుంది. అక్కడి నుంచి మంజీరా నదిలో కలుస్తుంది. కాలుష్య జలాలు కూడా ఈ చెరువుల గుండా.. మంజీరా నది నుంచి సింగూరులోకి వెళ్లే ప్రమాదం ఉన్నది. దాంతో మూడు నియోజకవర్గాల్లో మిషన్ భగీరథ నీళ్లు కాలుష్యం అయ్యే ప్రమాదం ఉన్నది.

మద్దతుగా నిలుస్తున్న ఎమ్మెల్యే మాణిక్ రావు

జహీరాబాద్ నియోజకవర్గంలో ఏర్పాటు కానున్న ఫార్మా విలేజ్ లైఫ్ స్టైల్స్ హబ్ ఏర్పాటుకు తాము ఎట్టి పరిస్థితుల్లో భూములను ఇవ్వమని ఆయా గ్రామాల రైతులు రకరకాల ఆందోళనలు చేస్తూనే ఉన్నారు. రైతులు చేస్తున్న ఈ ఆందోళనకు స్థానిక శాసనసభ్యులు మాణిక్యరావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌లు మద్దతును ప్రకటించి రైతులతో కలిసి స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఫార్మా పరిశ్రమను ఏర్పాటు చేయకూ డదని మెమోరాండం కూడా ఇచ్చారు. ఇటీవలే జహీరాబాద్ పట్టణంలో షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన ఎంపీ సురేష్ షట్కార్ కారును బాధిత రైతులు అడ్డుకుని తమ నిరసన సెగను చూపించారు.

మా గ్రామాలు పోయినప్పుడు మేము ఉండి దేనికి..



మా గ్రామాలు పోయినప్పుడు మేము ఉండేది దేనికి. మా తాతముత్తాతల నుంచి భూములు, సమాధులు, గుళ్ళు గోపురాలు అన్నీ ఈ భూముల్లోనే ఉన్నాయి.నేడు ఫార్మా పరిశ్రమల పేరుతో మా ఊళ్లను భూములను తీసుకుంటే ఎలా. తక్షణమే ఫార్మా పరిశ్రమల ఏర్పాటును విరమించుకోవాలి. -పి. రవికుమార్

జీవనాధారం పోతే మేము ఎలా బతకాలి



ఎకరాకు రూ.17 లక్షలు ఇస్తామని ఎంపీ సురేష్ షెట్కర్ చెప్పడం బాధాకరంగా ఉంది. రూ.15 లక్షలు ఇస్తే జహీరాబాద్‌లో 100 గజాల భూమి కూడా రావడం లేదు. ఈ భూముల్లోనే పంటలు సాగు చేసి.. కుటుంబాలను పోషించుకుంటున్నాం. అలాంటి భూములను లాక్కుంటే మేము ఎలా బతకాలి. - సిద్రామ్

ఎట్టి పరిస్థితుల్లో భూములను ఇవ్వం



మా తాత, నాన్న పూర్వీకల నుంచి వారసత్వంగా వచ్చిన మా భూములను నేడు ఫార్మా విలేజ్ పేరుతో ప్రభుత్వం బలవంతంగా లాక్కోవడం సరికాదు. మా ప్రాణాలైనా ఇస్తాం కానీ మా జీవనాధారమైన భూములను ఇవ్వబోం. ప్రభుత్వం బలవంతంగా భూములను సేకరించేందుకు పూనుకుంటే ఏ ఉద్యమానికైనా సిద్ధమే. - శివరాజ్

సాగుకు అనుకూలంగా లేని భూములను సేకరించాలి



వంశపారపర్యంగా వచ్చిన ఈ భూముల్లోనే వివిధ రకాల పంటలు సాగు చేసుకుని కుటుంబాలను పోషించుకొంటున్నాం. ఈ ప్రభుత్వం ఫార్మా కంపెనీలను ఏర్పాటు చేస్తే మా బతుకులు ఏం కావాలి. పంటలు సాగుకు అనుకూలంగా లేని భూములను సేకరించాలి. మూడు పంటలు పండే సారవంతమైన భూములను తీసుకుంటే రాబోవు రోజుల్లో ఆహార ధాన్యాలు ఎలా లభిస్తాయి. - జర్నప్ప, రైతు

వర్షాలతో ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా చూడాలి

- కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు
- శిథిలావస్థకు చేరిన ఇండ్లు కార్యాలయాలు ఖాళీ చేయాలి
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఆస్తి, ప్రాణ నష్టాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గత రెండ్రోజులుగా జిల్లాలో కురుస్తున్న ఎడతెరిప లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రమాదాలు జరగకుండా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. చెరువులో గుంటల వద్ద అప్రమత్తం చేయాలన్నారు చెరువులు కుంటల వద్దకు ప్రజలు వెళ్లకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలో ప్రమాద సూచికలు, ఫెన్సిం గ్ ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైతే పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. భారీ వర్షాల కారణంగా ఇబ్బందులు పడే ప్రజల కోసం జిల్లా స్థాయిలో సంగారెడ్డి కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 276155కు ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫోన్‌కాల్‌కు సత్వరమే అధికా రులు స్పందించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని మండలాల్లో మున్సిపాల్టీల్లో ఆయా శాఖల అధికారులు వారి పని చేస్తున్న స్థలాల్లో ఉండాలని విద్యుత్ రెవెన్యూ పోలీస్ మున్సిపల్ ఇరిగేషన్ వైద్య ఆరోగ్యశాఖ పంచాయతీరాజ్ శాఖల అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఆదేశించారు. వర్షాల కారణంగా జిల్లాలో ఎక్కడైనా ప్రజలు ఇబ్బందులు విధులు అయితే ఏ సమయంలోనైనా కంట్రోల్ రూమ్ నెంబర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలన్నారు. వర్షాల కారణంగా చెరువులు కుంటల్లోకి భారీ వరద నీరు వచ్చే అవకాశం ఉన్నందున ఎక్కడైనా కట్టలు తెగే అవకాశం ఉంటే వెంటనే వాటిని నీటపారుదలశాఖ అధికారులు స్పందించి అవసరమైన మరమ్మతు చర్యలు చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి పరిధిలోని చెరువులు, కుంటలలో పరిస్థితి పై వెంటనే ఉన్నతా ధికారులకు నివేదికల సమర్పించా లన్నారు. కర్ణాటక మహారాష్ట్రలో భారీ వర్షాలు కురుస్తున్నం దున మంజీర తీర గ్రామాల ప్రజలు అప్ర మత్తంగా ఉండా లన్నారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లు కార్యాలయాలను వెంట నే ఖాళీ చేయించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిం చాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రూపేష్ అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ రావు, మాధురి, నీటిపాటి శాఖ ఎస్ఈ యేసయ్య, మునిసిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్‌చ అధికారులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై పడిన చెట్టు తొలగింపు



నవతెలంగాణ-కంది

మండల కేంద్రంలోని సంగారెడ్డి పటాన్‌చెరు జాతీయ రహదారిపై కింగ్స్ దాబా సమీపంలో చెట్టు పడిపోవడంతో.. తహసీల్దార్ విజయ లక్ష్మి, ఎంపీఓ మహేందర్ రెడ్డి, ఇరిగేషన్ ఏఈ మజార్ ఘటనా స్థలానికి చేరుకుని ఆ చెట్టును తొలగింపజేశారు. ఘటన స్థలానికి చేరుకుని దానిని తొలగించారు. అనంతరం ఇంద్రకరణ్ ఎస్ఐ, ఎంపీఓ, ఇరిగేషన్ అధికారులు కసిపూర్ గ్రామ శివారులోని చెరు వును, కలివెముల గ్రామంలోని వాగుని పరిశీలించారు. ఆయా శాఖలకు సంబంధిత అధికారులు, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఖర్చులకు రూ.10 వేల సాయం



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఒడిశా రాష్ట్రానికి చెందిన అశోక్‌మాల్ బొల్లారం మున్సిపల్ పరిధిలోని వెంకట్‌నగర్‌లో నివాసముంటున్నాడు. కాగా అతడు కొన్ని రోజులుగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెల్సుకున్న బొల్లారం మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి ఆదివారం బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. దాంతో బాధిత కుటుంబ సభ్యులు ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సంగారెడ్డి జిల్లాకు ఎల్లో అలర్ట్

- పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- అత్యవసరమైతే డయల్ 100 లేదా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739కు కాల్ చేయాలి
- జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్
- కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితులపై ఆరా..



నవతెలంగాణ-సంగారెడ్డి

భారీ వర్షాల దృష్ట్యా సంగారెడ్డి జిల్లాకు ఎల్లో అలర్ట్ జారీ చేశారని.. కాబట్టి జిల్లా ప్రజలు ఎవ్వరు కూడా పొంగి, పొర్లుతున్న వాగులు, చెరువులు, కుంటలను చూడానికి వెళ్లొద్దని, అత్యవసరమైతేనే తప్ప ప్రయాణాలు చేయొద్దని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ అన్నారు. జలాశయాలు నిండుకుండలా మారే అవకాశం ఉన్నందున ప్రమాదకారణాల దృష్ట్యా ఎవ్వరూ చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లొద్దని సూచించారు. ఏదైనా ప్రమాదం తలెత్తినా, అత్యవసర సమయంలో స్థానిక పోలీసు స్టేషన్‌కు లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 ను సంప్రదించాలని సూచించారు. టెలీ కాన్ఫరెన్స్ ద్వారా పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, జిల్లా పోలీసు యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు చూడటానికి ఎవ్వరిని అనుమతించొద్దని, ప్రమాద సూచిక బోర్డ్‌లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఎస్‌హెచ్ఓలు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సమర్శించి, ఆనకట్టలు ప్రమాద అంచున ఉన్నటుయితే సమాచారం అందించాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు పంపాలని పోలీసు అధికారులకు సూచనలు చేశారు.

భారీ వర్షాల నేపథ్యంలో పాటించాల్సిన జాగ్రత్తలు..

అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయొద్దు. ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లొద్దు. రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి. విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకొద్దు. నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లొద్దు. వాగులు వంకలు బ్రిడ్జ్‌లపై నుండి వరద పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించొదుద్దు. పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రక్కన నివాసం ఉండొద్దు.

దంచికొట్టిన వాన..









నవతెలంగాణ-జహీరాబాద్

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపిలేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దాంతో ప్రజలు ఇండ్లకే పరిమితమవుతున్నారు. రెండ్రోజులుగా విపరీతంగా కురుస్తున్న వర్షాలకు చెరులన్నీ నిండుకుండలా మారాయి. ఇప్పటికే చాలా చోట్ల చెరువులు అలుగులు పారుతున్నాయి. దాంతో పలు గ్రామాలకు రాకపోకలు సైతం నిలిచిపోయాయి. అధికారులు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శిస్తూ.. ప్రజలు అప్రమత్తం చేస్తున్నారు. వర్షం ఇలాగే కొనసాగుతుండడంతో ప్రజలు అప్రమత్త ంగా ఉండాలని..శిథిలావస్థభవనాల్లో ఉండకూడదని సూచిస్తున్నారు.

జహీరాబాద్ నియోజకవర్గంలోని చెరువులు, కుంటలు నిండుకుండల్లా మారాయి. నారింజ డ్యాం సామర్థ్యం ఒక్క టీఎంసీ కాగా ఇప్పటికే వరద నీరు పెద్ద ఎత్తున వచ్చి చేరుతున్నది. దాంతో డ్యాం ఒక గేటు ఎత్తివేసి 19 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. నియో జకవర్గంలోని వివిధ మండలాల్లో గల మల్చల్‌మా చెరువు, గేరుఖాన్ చెరువు, సంగీతం చెరువు, జంగిచర్ల, జీర్‌లాపల్లి చెరువు, ఈదులపల్లి చెరువు, శాఖాపూర్ చెరువు, గంగాపూర్ చెరువు, కాంపూర్ చెరువులు వరద నీటితో నిండుకుండలా మారాయి.

ఇరిగేషన్ శాఖ డిప్యూటీ వెంకట్రాంరెడ్డి నారింజ డ్యామ్‌ను పరిశీలించారు. వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున 19 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్టు చెప్పారు.

ప్రధానంగా నారింజ డ్యాం కుడి ఎడమ కాలువలతో పాటు కోహిర్ మండలం నుండి వచ్చే పెద్దవాగు వెంబడి ఉన్న మినుములు, పెసలు, కందులు, సోయా, అల్లం పంటలు నీట మునిగినట్టు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నందున పంట నష్టాన్ని అంచనా వేయలేకపోయామని ఏడిఏ బిక్షపతి తెలిపారు. జామ, బొప్పాయి, సపోటా తోటలు దెబ్బతిన్నాయన్నారు.

రోడ్లపై గుంతల్లో కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి మట్టిపోయించి ప్రయాణికులకు ఇబ్బందులు జరగకుండా చర్యలు చేపట్టారు.లోతట్టు ప్రాంతాలు, కాలనీలో వరద నీరు ఎప్పటికప్పుడు బయటికి వెళ్ళేవిధంగా జెసీబీలతో చర్యలు చేపట్టారు . దాంతో వసంత్‌విహార్ కాలనీలో ఇండ్లలోకి నీళ్లు వెళ్ళలేదు.

ఇండ్లు పాక్షిక ధ్వంసం..

వర్షాల ధాటికి నియోజకవర్గంలోని న్యాల్కల్ మండలంలో నాలుగు.. కోహిర్, జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో ఒకొక్క ఇల్లు ధ్వంసమైనట్టు ఆర్డీఓ రాజు తెలిపారు.

అధికారులు అలర్ట్‌గా ఉండాలి : ఆర్డీఓ రాజు

రెవెన్యూ శాఖ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. నారింజ నుంచి గేటు ఎత్తివేయడంతో నీళ్ల దిగువ ప్రాంతానికి వెళుతున్నాయి కాబట్టి.. అక్కడి వారిని జాగ్రత్త చేయాలన్నారు. వ్యవసాయదారులు, పశువుల కాపరులకు ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామన్నారు.

ఝరాసంగం : మండలంలోని పలు రహదారులు చిత్తడిగా మారాయి. దారులన్నీ దెబ్బతిని గుంతలుగా మారాయి. చేతికి వచ్చిన పెసర, మినుము పంటలకు నష్టం వాటిల్లిందని రైతులు వాపోతున్నారు. మండల పరిధిలోని జీర్లపల్లి చెరువుకు వరద ఉధృతి పెరగడంతో చెరువు కట్ట అలుగుల పై నుండి నీరు భారీగా పారుతుంది. అదేవిధంగా ప్యారవరం సమీపంలో ఉన్న వాగుకు వరద నీరు ఎక్కువ అవ్వడంతో పొంగిపొర్లుతోంది. దీంతో గ్రామానికి పూర్తిగా రాకపోకలు స్తంభించిపోయాయి. ఎల్గోయి-రేజింతల్ గ్రామ శివారు మధ్యలో ఉన్న మామిడి వాగుపై వరద నీరు భారీగా పొంగడంతో ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పోలీస్ అధికారులు ఈ వాగు దగ్గర భద్రత చర్యలు చేపట్టారు. వాగుకు అడ్డంగా రోడ్డుపై బారికేడ్లు, ముండ్ల కంచను ఏర్పా టు చేశారు. ఉధృతంగా ప్రవహిస్తున్న ప్యాలవరం, ఎల్గో యి-రేజింతల్ వాగు దగ్గర స్థానిక తహసిల్దార్ తిరుమల రావు, ఎస్సై నరేష్, నాయబ్ తహసిల్దార్ యాసిన్‌లు చేరు కొని పరిస్థితిలను గమనించారు. మండల వ్యాప్తంగా శని వారం నుంచి ఆదివారం వరకు సాధారణ వర్షపాతం కంటే 21.9శాతం అధికంగా నమోదయినట్టు అధికారులు తెలిపారు.

పుల్కల్ : భారీ వర్షాలకు పత్తి పంటల్లో నీరు చేరి చెరువులను తలపిస్తున్నది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కండ్లముందే నీటి పాలవుతుంటే.. రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరుతున్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో పంట పొలాలన్నీ నీటితో నిండి చెరువులను తలపిస్తున్నాయి. భారీ వానలతో అప్రమత్తమైన పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. రేజింతల్ మామిడివాగు పొంగిపొర్లుతుండడంతో రాకపోకలు చేయొద్దని తహసీల్దార్ భూపాల్, ఎస్సై రాము నాయుడు సూచిస్తున్నారు. రేజింతల్ - ఎల్గొయి గ్రామాల కల్వర్టు పైనుంచి వర్షం నీరు పొంగిపొర్లుతుంది. దాంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వర్షం పడిన ప్రతీసారి ఇదే దుస్థితి ఉంటున్నదని.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి హై లెవల్ బ్రిడ్జీ నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

నారాయణఖేడ్ రూరల్ : నారాయణఖేడ్ మండలంలోని గంగాపూర్, చెరువు నిండుకుండలా మారింది. ఏ క్షణమైనా అలుగు పారొచ్చు. అలుగు వద్దకు నీళ్లు చేరుకోవడంతో ఆయకట్టు చుట్టుపక్కలరైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పొంగి పొర్లుతున్న కిష్టాపూర్ హల్దీ డ్యాం

నవతెలంగాణ-తూప్రాన్



భారీ వర్షాలకు కిష్టాపూర్ హల్దీ డ్యాం నిండుకుండలా మారి అలుగుపారుతున్నది. కిష్టాపూర్ హల్దీ డ్యాం నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో అటువైపు వెళ్లే ప్రయాణికులు ప్రత్యామ్నాయ మారాలు చూసుకోవాలని అధికారులు సూచించారు. హల్దీ వాగు నీటి ప్రవాహం కొప్పులపల్లి డ్యాం గుండా ఏడుపాయల వాగులో ప్రవహిస్తూ చివరగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టులోకి నీటి ప్రవాహం కొనసాగుతుంది. భారీ వర్షాల కారణంగా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు. తూప్రాన్ పోలీసులు, మున్సిపల్ కమిషనర్ కమిషనర్ కాజా మొయినుద్దీన్ సిబ్బంది అప్రమత్తమై చెక్ పోస్ట్ పెట్టి కిష్టాపూర్ గ్రామానికి,అటువైపు వెళ్లే వెంకటాయపల్లి,నర్సంపల్లి,నాచారం,గజ్వేల్ గ్రామాలకు రాకపోకలను బందు చేస్తున్నట్లుగా ప్రకటించారు.

పోచారం ప్రాజెక్టుకు పోటెత్తిన భారీ వరద నీరు

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



భారీ వర్షాలకు పోచారం ప్రాజెక్టుకు కామారెడ్డి జిల్లాలోని గాంధారి, లింగంపేట్ మండలంలోని ప్రవహించే పాములవాగు రాజీపేట గంగమ్మ వాగు నుంచి పోటెత్తిన వరద రావడంతో పోచారం ప్రాజెక్టు ఆదివారం పొంగిపొర్లుతుంది. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు రెండు జిల్లాల నుంచి వచ్చే వాగుల ద్వారా భారీ వరద నీరు రావడంతో పోచారం ప్రాజెక్టు 24 ఫీట్లు సామర్థ్యంతో నిండి ఉండడంతో ప్రాజెక్టు వద్ద భారీ సంఖ్యలో పర్యాటకులు సందర్శిస్తున్నారు. వర్షాలకు పలు గ్రామాలలోని నాగపూర్, చౌట్లపల్లి, తిమ్మాయిపల్లి, గంగాపూర్ గ్రామాలలోని చెరువులు, వాగులు పొంగిపొర్లడంతో మండలంలోని అన్ని గ్రామాల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

పొంగి పొర్లుతున్న కె వెంకటాపూర్ కొత్తచెరువు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామ శివారులోని కొత్తచెరువు నిండి మత్తడి పారుతున్నది. కొత్తచెరువు నిండడంతో బంజారా తండా వాసులు,కే వెంకటాపూర్ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొన్నటి వరకు చెరువు ఎండిపోవడంతో యాసంగి పంటలు పూర్తిగా ఎండిపోవడంతో రైతులు ఎంతో ఆందోళన చెందారు. ప్రస్తుతము నిండుకుండలా చెరువు నిండడంతో గ్రామ ప్రజలు తాండవాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పడాలపల్లిలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను పరిశీలించిన కౌన్సిలర్

నవతెలంగాణ-తూప్రాన్



భారీ వర్షాల కారణంగా, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ ఆదివారం ఉదయం పరిశీలించారు. గ్రామంలో తిరుగుతూ శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కరెంటు పోల్స్ దగ్గర కరెంటు వైర్ల దగ్గర చాలా జాగ్రత్తలు వహించాలని కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ అవగాహన కల్పించారు. పాక్షికంగా కూలిన ఇండ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ కానుకుంట సుదర్శన్, ముఖద్దం సుధాకర్,నంది సురేష్, కానుకుంట యాదగిరి, హేమాద్రి, నీరుడి రాజు, బత్తుల ఉదయ్ కుమార్, బిక్షపతి, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

నాలాల ఆక్రమణతో నిలిచిపోయిన నీరు

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలో గడించెరువులోకి పోవలసిన కట్టు కాలువ నీరు పోవడం లేదు. కట్టు కాల్వను ఇరిగేషన్ అధికారులు పట్టించుకోకపోవడంతో నాలాలపై కొందరు కబ్జాలు చేయడం వలన నీరు పోవడం లేదని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు. గడిమిచెరువులోకి నీరు పోకపోవడంతో రోడ్డుపై వచ్చి, మల్కా చెరువులోకి వెళుతున్నాయి. గడిమి చెరువుకట్టు కాలువను సాఫ్ చేసినట్లయితే అదే చెరువులోకి నీరు వెళ్లేదని గ్రామస్తులు తెలిపారు. ఇరిగేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కట్టు కాల్వ ఆక్రమణలకు గురైందని గ్రామస్తులు వాపోతున్నారు

సహాయక చర్యల్లో తహశీల్దార్


నవతెలంగాణ - తూప్రాన్



భారీ వర్షాలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తహశీల్దార్ విజయలక్ష్మి సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా పలు ప్రాంతాలను ఆదివారం ఉదయం పర్యటించారు. తూప్రాన్ మండల వ్యాప్తంగా రాత్రి నుంచి ఎడతెరిపిలేని వర్షాలతో వాగులు వంకలు పొర్లుతున్న క్రమంలో తూప్రాన్ చుట్టుపక్కన ఉన్నటువంటి హల్దీ వాగు పొంగి పొర్లుతున్న క్రమంలో పలు గ్రామాలకు రాకపోకలను నిలిపివేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శివానంద్, డిప్యూటీ తహశీల్దార్ ప్రభు, పంచాయతీ సెక్రటరీలు,సిబ్బంది,మున్సిపల్ కమిషనర్ ఖాజా మోయినుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో ఇల్లు కూలిపోయే ప్రమాదం

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని నందిగామ గ్రామంలో మాజీ సర్పంచ్ వడ్ల బ్రహ్మాచారి ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉంది. వివరాల్లోకి వెళితే నేషనల్ హైవే రోడ్డుకు ఆనుకొని ఉన్న నందిగామ మాజీ సర్పంచ్ వడ్ల బ్రహ్మాచారి ఇంటి వెనక నుంచి కల్వర్టు నీరు వెళ్లడంతో ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. నేషనల్ హైవే రోడ్డు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన సరియైన ప్లానింగ్ లేకపోవడంతో ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. నేషనల్ హైవే రోడ్డు అథారిటీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం. ఎక్కడో కట్టవలసిన కల్వర్టులను వారి ఇష్టం వచ్చిన దగ్గర కట్టుకుంటూ గూగుల్ సర్వే చేస్తున్నామంటూ ఇండ్లలోకి నీరు వచ్చే విధంగా కల్వర్టులు కడుతున్నారని బాధితుడు పేర్కొన్నారు. ఇది పద్ధతి కాదని కట్టే విధానం కాదని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కాంట్రాక్టర్లు పట్టించుకోలేదని బాధితుడు వాపోయాడు. తన ఇల్లు కూలిపోయినట్లయితే కాంట్రాక్టర్ పూర్తి బాధ్యత వహించాలన్నారు.

అత్యవసర సేవలకు ప్రత్యేక కంట్రోల్ రూమ్

నవతెలంగాణ - నార్సింగి



గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు చోట్ల వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. పాత ఇండ్లు కూలిపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తహశీల్దార్ కార్యాలయంలో కంటోట్రోల్ రూం ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ షేక్ కరీం తెలిపారు. సమస్యల పరిష్కారానికి అధికారులు 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు.

భారీ వర్షాలతో కూలిన ఇండ్లు

నవతెలంగాణ - తూప్రాన్



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో తూప్రాన్ మండలంలోని ఇమాంపూర్,ఘనపూర్ ,ఇస్లాంపూర్ గ్రామాలలో పలు ఇండ్లు కూలిపోయాయి. వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లను తహసిల్దార్ విజయలక్ష్మి ఆదివారం రోజున పరిశీలించారు. ఘనపూర్ గ్రామానికి చెందిన మద్రి సత్తయ్య పెంకుటిల్లు, మద్రి సత్తమ్మ ఇల్లు, ఇమాంపూర్ గ్రామానికి చెందిన షేక్ బాబర్, ఇస్లాంపూర్ గ్రామానికి చెందిన కొండాపురం సత్తయ్యల ఇండ్లు కూలిపోయాయి. బాధితులను సురక్షితమైనటువంటి ప్రాంతాలకు చేర్చారు. బాధితులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందిస్తామని తహసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ మన్నే ప్రభుదాస్, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.కాగా, మున్సిపాలిటీ లోని క్రింది వాడకట్టులో నివాసముంటున్న మంద స్వరూపకు చెందిన పెంకుటిల్లు పూర్తిగా కూలిపోయింది. దీంతో పునరావాసం కల్పించాలని మంద స్వరూప అధికారులను కోరారు.

మత్తడి దుంకుతున్న బీబీచెరువు

నవ తెలంగాణ-మెదక్ రూరల్



మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో, గుట్ట కిందిపల్లి గ్రామం చెందిన బీ బీ చెరువు నిండుకుండ లాగా పొంగిపొర్లుతుంది. సుమారుగా శని, ఆదివారం కురిసిన భారీ వర్షాల మూలంగా కొన్ని గ్రామాలలో నీ చెరువుల మత్తడులు నిండు కుండలాగా పొంగిపొర్లినాయి. ఈ సందర్భంలో గ్రామ రైతుల రైతుల ముఖాలలో చిరునవ్వులు చిగురించాయి.

కాల్వలోని పిచ్చి మొక్కలను తొలగింపు

నవ తెలంగాణ -తూప్రాన్



మున్సిపల్ పట్టణంలోని బుడగ జంగాల కాలనీ వెనుక వైపు నుండి హల్దీ వాగు నుంచి తూప్రాన్ పెద్ద చెరువుకు నీళ్లు వచ్చే కాలువలో ఉన్న పిచ్చి మొక్కలను చెట్లను జెసిబి సహాయంతో తీసేసి, తూప్రాన్ చెరువులోకి నీళ్లు వచ్చే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు.

జిల్లాలో భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- పూర్తిగా నిండిన 396 చెరువులు
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవెలిఘనపూర్

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు అవుతుందని, ప్రజలు ప్రయాణాలు మానుకోవాలని సూచించారు. జిల్లాలో 396 చెరువులు పూర్తిగా నీటితో నిండిపోయాయని తెలిపారు. పొంగే వాగులు, రహదారులు దాటే ప్రయత్నం ప్రజలు చేయొద్దని సూచించారు. శిథిలావస్థలో నివాసం ఉంటున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తెలిపారు. జాలర్లు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు.అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేసి ఎలాంటి నష్టం వాటిల్లకుండా చూడాలని ఆదేశించారు. జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నారని క్షేత్రస్థాయిలో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. హవేలీ ఘనపూర్ మండలంలోని ధూప్ సింగ్ తండా వాగుల మధ్యలో ఉన్నదని అధిక వర్షపాతం నమోదు అయితే తాండా మొత్తం కట్ ఆఫ్ అయిపోతుందని లోతట్టు ప్రాంతాలను గుర్తించి దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర సేవలకుగాను కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా (9391942254) కంట్రోల్ రూము ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



అధికారులకు సెలవులు రద్దు

జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయని, అధికారులు సెలవులు రద్దు చేశామని 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటించామన్నారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రమాదకరంగా ప్రవహించే వరదల్లో, చెరువులు, కాలువలు వద్దకు ఎవరు వెళ్లవద్దని ప్రజలకు సూచించారు. పోలీసులు ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేసి ప్రజలను సురక్షితంగా కాపాడాలని కోరారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అప్రమత్తతతో ఉంటే ప్రజల ఇబ్బందులు తగ్గించొచ్చు అని తెలిపారు. ఇరిగేషన్, రెవెన్యూ శాఖ, మున్సిపల్ శాఖ సమన్వయంతో చెరువుల పరిస్థితిని పరిశీలించాలన్నారు. పట్టణాల్లో రోడ్లపై నీరుచేరి ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. ప్రస్తుత పరిస్థితికి అనుగుణంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టాలని సూచించారు. అదే విధంగా వర్షాల సమయంలో వైరల్ ఫీవర్, విషజ్వరాలు ప్రబలకుండా వైద్యఆరోగ్య శాఖ చర్యలు చేపట్టాలని ఆదేశించారు

గుట్టు చప్పుడు కాకుండా గుప్త నిధుల తవ్వకాలు

దేవతల కొండపై 11వ శతాబ్దానికి చెందిన దిగంబర కాలభైరవ విగ్రహాన్ని దొంగిలించిన దుండగులు!!!

నవతెలంగాణ-టేక్మాల్



టేక్మాల్ మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలోని కాకతీయుల కాలానికి చెందిన అతి పురాతనమైన 11వ శతాబ్దానికి చెందిన తుంబురీశ్వరాలయం ఉన్నది. చుట్టుకొండలు కొండలమధ్యలో 300 ఎకరాల విస్తీర్ణంతో కొలను కలిగి ఉంటుంది ఈ కొలను మధ్యలో ఓ పెద్ద గుట్ట గుట్ట ఉంటుంది దానినే దేవతల గుట్టగా పూర్వీకులు పిలిచేవారు. ఈ గుట్ట లోపల పెద్ద పెద్ద గృహాలు ఉంటాయి. గుట్ట పైభాగన దిగంబర బాహుబలి కాలభైరవ విగ్రహం నిటారుగా నిలబడి ఉంటుంది. ఈ విగ్రహం సుమారు 11వ శతాబ్దానికి చెందిందని ఇక్కడ ఉన్న శిలా శాసనాలు తెలుపుతాయి. గతంలో కొంతమంది దుండగులు, నిటారుగా ఉన్న ఏకశిలా దిగంబర బుద్ధ విగ్రహాన్ని దొంగిలించాలని ప్రయత్నించారు. కానీ వారి ప్రయత్నం ఫలించలేదు. అంతా సర్దుమనిగిందనుకున్న క్రమంలోనే శుక్రవారం ఉదయం సూరంపల్లి గ్రామానికి చెందిన కొంతమంది మేకల కాపరులు మేకల మేతకు ఈ దేవతల కొండపైకి వెళ్లారు. అక్కడ విగ్రహం లేకపోవడంతో చుట్టుపక్కల పొదలలో చూడగా (బులోరా)వాహన టైర్లు పెద్ద పెద్ద కర్రలు వరుస క్రమంలో కనిపించడంతో కాస్త దగ్గరకు వెళ్లి చూడగా విగ్రహాన్ని దొంగిలించారని వారికి అనుమానం వచ్చి సూరంపల్లి వేల్పుగొండ గ్రామస్తులకు సమాచారం చ అందించారు. వెంటనే గ్రామ పెద్దలు యువకులు వెళ్లి చూసి, అక్కడ విగ్రహాన్ని దొంగిలించారని గుర్తించారు. ఇరు గ్రామస్తుల పెద్దలు స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేయగానే పోలీస్ సిబ్బంది వచ్చి విగ్రహం ఉన్నచోట చుట్టుపక్కల పరిశీలించారు. విగ్రహాన్ని తరలించడానికి గల పూజా సామాగ్రి టైర్లు కర్రల తాళ్లు నీటిలో తరలించడానికి ట్రాక్టర్ ట్యూబుల సహాయంతో విగ్రహాన్ని తీసుకెళ్లినట్టు అనుమానం వ్యక్తం చేస్తూ ఇరు గ్రామాల వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏ ఎస్సై దయానంద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామల తాజా మాజీ సర్పంచ్లు బోయిని నారాయణ, కొండ భాగయ్య గ్రామ పెద్దలు ముకుందరావు దేశ్పాండే, అంజా గౌడ్, బోయిని మల్లేశం, అబ్బనీ సాయిలు, మూడ నర్సింలు, రాజు, అంబయ్య, బ్రహ్మం, సాయా గౌడ్ సాయిలు, ఇరు గ్రామాల పెద్దలు యువకులు ఉన్నారు.

లిఫ్ట్ ఇరిగేషన్‌కు గద్దర్ పేరు పెట్టడం హర్షణీయం

నవతెలంగాణ-తూప్రాన్



తూప్రాన్ మండలం కిష్టాపూర్ హల్దీ వాగుపై నిర్మించిన డ్యాంకు గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గద్దర్ పేరు పెట్టాలని తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిళ్ల జ్యోతి కృష్ణ,కౌన్సిలర్లు కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసినందుకుగాను గద్దర్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. నీళ్లు, నిధులు,నియామకాలు అంటూ తెలంగాణ ఉద్యమంలో భాగంగా తెలంగాణలో చెరువులలో నీరు నింపడం కోసం చెరువుల సంరక్షణ కోసం గద్దర్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా తన సొంత గ్రామమైన తూప్రాన్‌లో నీటి సమస్య ఉందని తెలుసుకొని శాశ్వతంగా సాగునీరు, త్రాగునీరు నీటి సమస్య పరిష్కరించడానికి ఇరిగేషన్ రెవెన్యూ సంబంధిత అధికారులతో చర్చించారు. కిష్టాపూర్ హల్దీ డ్యాం నుండి తూప్రాన్ పెద్ద చెరువుకు నీరు తీసుకురావడం కోసం 3.50 కోట్ల రూపాయల నిధులను సేకరించి పనులు ప్రారంభించారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ తవ్వకాలలో భాగంగా గద్దర్ తన సొంత భూమి కూడా కోల్పోయిన సంగతి అందరికీ తెలిసిందే. తూప్రాన్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం తూప్రాన్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు గద్దర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా నామకరణం చేయడం పట్ల తూప్రాన్ మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ, కౌన్సిల్ సభ్యులకు, గద్దర్ పేరు పెట్టాలని ప్రతిపాదించిన గడప దేవేందర్ లకు గద్దర్ ఫౌండేషన్, గద్దర్ కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఎడతెరిపి లేని వర్షం పొంగిపొర్లుతున్న చెక్ డ్యాములు

- వర్షాలకు కూలిన ఇండ్లు
- అప్రమత్తం చేసిన అధికారులు

నవతెలంగాణ-వెల్దుర్తి



రెండు రోజుల నుంచి ఎడతెరిపిలేని వర్షాలకు వాగులు వంకలు చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్నాయి. ఆదివారం హల్దీ వాగు పరిసరాల్లో ఉన్న చెక్ డ్యాములన్నీ పొంగిపొర్లుతున్నాయి. నిన్న మొన్నటి వరకు వ్యవసాయదారులు వర్షాలకు ఎదురుచూసిన రైతులకు ఊరట కలిగిస్తున్నాయి. మాసాయిపేట్ మండల పరిధిలోని హల్దీ డ్యాం నుండి నీళ్లు పరవాలు తొక్కుతున్నాయి. ఉప్పు లింగాపూర్ పరిసరాల్లో ఉన్న బ్రిడ్జి పైనుండి నీరు ప్రవహిస్తున్న దృశ్యాన్ని చూడడానికి ప్రజలు బారులు తీరుతున్నారు. మత్స్యకారులు చేపల కోసం వలలు కట్టి దిగువకు వెళ్లకుండా కాపాడుకుంటున్నారు. వరి పొలాలు నిండుకుండ తలపిస్తున్నాయి. మండలంలో పాత ఇండ్లు కూలిపోయాయి. రెవెన్యూ అధికారులు అప్రమత్తమై పరిశీలిస్తున్నారు. మరో రెండు రోజుల వరకు వర్షాలు కురిసే ప్రమాదం ఉందని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. డ్రైనేజీలు ఎక్కడైనా జామ్ అయితే వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందికి సమాచారం అందించాలని సూచించారు. రానున్న రెండు రోజులపాటు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

గంగాపూర్ గ్రామానికి బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ - హవేలీ ఘనాపూర్



వర్షాకాలం వచ్చిందంటే ఆ గ్రామానికి వెళ్లాలంటే బ్రిడ్జి లేక నరకయాతన పడుతున్నారు. పాలకులు వస్తున్నారు, పోతున్నారు ఆ గ్రామ సమస్య పట్టించుకునే వారే లేరని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మెదక్ జిల్లా కేంద్రానికి 10 కిలోమీటర్ల దూరం మెదక్ - రామయంపేట్ ప్రధాన రహదారి పక్కనే ఉన్న మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి భారీ వర్షాల కారణంగా బ్రిడ్జి సక్రమంగా లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీల నాయకులు బిడ్జి నిర్మాణం పనులు చేపడతామని హామీ ఇచ్చి నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. గత పాలకుల నుండి నేటి వరకు సమస్యను ప్రజలు ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని మండిపడుతున్నారు.

కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ -పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి ఆలయంలో గర్భగుడిలో కాశీ బుగ్గ నీరు రావడంతో ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాశీ నుంచి నేరుగా కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి గర్భాలయంలోకి ప్రత్యేకంగా నీరు రావడాన్ని కాశీబుగ్గ అని ఇక్కడి ప్రాంత భక్తుల నమ్మకంగా పేర్కొంటున్నారు. ఆదివారం ఉదయం కొప్పల్ ఉమా సంగమేశ్వర స్వామి గర్భాలయంలో కాశిబుగ్గ రావడంతో పలు పాత్రలో నీరు నిండడంతో భక్తులకు తీర్థంగా ఇచ్చినట్లు ఆలయ పూజారి సంగప్ప తెలిపారు. దాదాపు గత పది సంవత్సరాల క్రితం కాశిబుగ్గ వచ్చిందని ఈ సంవత్సరం శ్రావణమాసంలో కాశీబుగ్గ వచ్చిందని పూజారులు పేర్కొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయడంతో పాటు కీర్తనలు భజనలు చేస్తున్నారు. ఆలయంలో భక్తులందరికీ కల్హేర్ మండలానికి చెందిన గుర్రపు మచ్చేందర్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రపు మచ్చేందర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ - హవేలి ఘనాపూర్

జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలు, వరదల నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.క్షేత్రస్థాయిలో అధికారులు సహాయక చర్యల్లో నిమగ్నమై ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లకూడదని కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు.

అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- టెలికాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే

నవ తెలంగాణ-మెదక్ టౌన్

భారీ వర్షాల కారణంగా జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సూచించారు. ఆదివారం మెదక్ నియోజకవర్గ ఎమ్మెల్యే అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. నియోజక వర్గంలో శనివారం సాయంత్రం నుంచి కురుస్తున్న వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పట్టణంలో నిలిచిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. అలాగే పట్టణంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్లపై నిలుస్తున్న వర్షపు నీటిని వెంట వెంటనే తొలగించాలని మున్సిపల్ అధికారులకు సూచనలు జారీ చేశారు.

సీజనల్ వ్యాదులపై జిల్లా కలెక్టర్‌తో టెలిక్యాన్ఫరెన్స్

జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నియోజకవర్గంలో ప్రభలిస్తున్న సీజనల్ వ్యాధులపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. శనివారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ఆదివారం ఉదయం జిల్లా కలెక్టర్ తో టెలికాన్ఫరెన్స్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

రాకపోకలు బంద్.

నవతెలంగాణ-హవేలి ఘనాపూర్



భారీ వర్షాలకు మండలంలోని కప్రాయిపల్లి,చౌట్లపల్లి, ధూప్ సింగ్ తండాలకు రాకపోకలు ఆదివారం బంద్ కావడంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కామారెడ్డి జిల్లాలో భారీ వర్షం రావడంతో దూప్ సింగ్ తండా బ్రిడ్జి పైనుండి గంగమ్మ వాగు తీవ్రంగా ప్రవహిస్తుంది. గత కొన్ని రోజులుగా బ్రిడ్జి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని తండావాసులు పలుమార్లు అధికారులను కోరిన ఫలితం లేకుండా పోయిందని మండిపడ్డారు. జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించి పరిశీలించిన పనులు ప్రారంభం కాకపోవడంతో తాండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలోనే అధికారులు, ప్రజాప్రతినిధులు వస్తారని, మిగతా సమయాలలో పట్టించుకునే వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలని తాండవాసులు కోరారు.

చల్మెడ వంతెనపై రాకపోకలకు అంతరాయం

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రం నుండి చల్మెడ వెళ్లె రోడ్డులో కల్వర్టు పై నుంచి నీరు వెళ్ళడంతో పోలీసు శాఖ బారికేడ్లను, గ్రామ పంచాయతీ ద్వారా ముళ్ళ కంపలను అడ్డంగా వేయించి ప్రజలను అప్రమత్తం చేశారు. వాగులు పొంగి పొర్లుతుండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. .కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వెంకట నర్సింహ రెడ్డి, నర్సింలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో 10.4 సెం.మీ.ల వర్షం

నవతెలంగాణ -పెద్ద శంకరంపేట్

పెద్ద శంకరంపేటలో శనివారం నుంచి ఆదివారం వరకు 10.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయిందని అధికారులు తెలిపారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కుంటలు చెరువులలోకి వర్షపు నీరు చేరింది. పెద్ద శంకరంపేటలో పలు వీధులలో మురికి కాలువలు పొంగిపొర్లడంతో అంతర్గత రహదారులపై మురికినీరు ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలువురి గృహాలలోకి వర్షపు నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆదివారం పేట తాసిల్దార్ గ్రేసీ బాయ్ ఆర్ ఐ శరణప్ప ఏ ఎస్ఐ సునీత లు బుజరాన్ పల్లి చెరువు, టెంకటి మత్తడిలను పరిశీలించారు. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థకు చేరుకున్న గృహాలలో ఎవరు నివసించకూడదని తహశీల్దార్ గ్రేసీ బాయ్, ఎస్ఐ శంకర్ లు పేర్కొన్నారు.

మండలంలో నిండిన చెరువులు

నవ తెలంగాణ - నిజాంపేట

బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడిన సందర్భంగా మండలంలో అన్ని గ్రామాలలో చెరువులు నిండుకుండను తలపిస్తున్నాయి. వర్షాకాలం ప్రవేశించినప్పటి నుండి వర్షాలు ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు కొంత నిరుత్సాహంతో ఉన్నమాట వాస్తవం. తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఇంచుమించు వర్షాలు సమృద్ధిగా పడినప్పటికీ కేవలము ఉమ్మడి మెదక్ జిల్లాలో మాత్రం వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందారు. ప్రస్తుతము ఉమ్మడి మెదక్ జిల్లాలో విపరీతంగా వర్షాలు కురవడంతో చెరువులన్నీ నిండుకుండల్లా మారాయి. రైతులందరూ చాలా సంతోషంగా ఉన్నారు. మండల కేంద్రంలోని మల్కా చెరువు మండలంలోనే అతిపెద్ద మత్తడి ఈ మత్తడి పారుతున్నప్పుడు చుట్టుముట్టు గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి వీక్షిస్తున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ - నార్సింగి



భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్ హెచ్చరించారు. స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు చెరువులను, వాగులను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అత్యవసరం అయితేనే బయటకు వెళ్ళాలని, వర్షాల వల్ల రోడ్డు స్పష్టంగా కనబడదని, అందువల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రైతన్నలకు విద్యుత్ సరఫరా సమస్యలు ఉంటే సంబంధిత ఏ.ఈ, లైన్ మన్ కు ఫిర్యాదు చేయాలని, స్వంతంగా మరమ్మత్తులకు పూను కోకూడదని, ప్రజలు విద్యుత్ స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లకు దూరంగా ఉండాలని, విద్యుత్ పరికరాలు వాడే సమయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. చేపల కోసం, సందర్శన కోసమని కుంటలు, చెరువులు, వాగుల వద్దకు వెళ్లవద్దన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా సంబంధిత అధికారులకు లేదా పోలీసులకు వెంటనే ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

వర్షాలపై అధికారుల అలర్ట్

నవతెలంగాణ -వెల్దుర్తి



భారీ వర్షాల కారణంగా అధికారులు అప్రమత్తమయ్యారు. ఉమ్మడి మాసాయిపేట్ వెల్దుర్తి తహశీల్దార్ కార్యాలయాల్లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారు. రానున్న మూడు రోజులపాటు రెండో తేదీ వరకు రెవెన్యూ సిబ్బందిని కంట్రోల్ రూమ్ లో ప్రజలకు అందుబాటులో ఉండేలాగా విధులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్, ఆర్ ఐ జయభారత్ రెడ్డితోపాటు సిబ్బంది అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకున్నారు. వర్షాల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలని ఆర్ ఐ జయ భారత రెడ్డి ప్రజలకు సూచించారు.

ఇండ్లలో వర్షపు నీటిని తొలగించిన మున్సిపల్ సిబ్బంది

నవతెలంగాణ - తూప్రాన్



భారీ వర్షాల కారణంగా ఇండ్లల్లోకి చేరిన నీటిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. 3 వార్డు లో చిట్టిమిల అనిల్ ఇంటిదగ్గర ప్రాంతంలో భారీగా వర్షపు నీరు చేరడంతో పాటు, డ్రైనేజీ నీళ్లు ఇంటి ముందరికి రావడం వల్ల చాలా ఇబ్బందిగా మారిందని ప్రజలు మున్సిపల్ అధికారులకు తెలిపారు. స్పందించిన తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిండ్ల జ్యోతి కృష్ణ వెంటనే మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో మున్సిపల్ సిబ్బంది ఇండ్ల ప్రాంతాల్లోకి చేరిన వర్షపు మూర్తి నీటిని తొలగించారు. సమాచారం ఇచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించిన మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణకు కాంగ్రెస్ యువ నాయకుడు చిట్టిమల అనిల్ ధన్యవాదాలు తెలిపారు.

మర్కుక్‌లో భారీవర్షం

- నీట మునిగిన పంటలు
- ఇబ్బందులకు గురైన ప్రజలు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలో ఆదివారం కురిసిన వర్షాలతో పలు పంట పోలాలు నీట మునిగాయి. దీంతో లోతట్టు ప్రాంతంలో ఉన్న ఇండ్లలోకి నీళ్ళు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఆదివారం ఒక్క రోజే 77 మీ.మీ వర్షం కురిసినట్లు తెలిసింది. మండలంలో గత 4 నెలల కాలంలో ఇప్పటి వరకు 441.9 మీ.మీ వర్షపాతం నమోదయినట్లు అధికారులు తెలిపారు. ఆదివారం 77 మీ.మీ వర్షం నమోదు అయింది. ఈ వర్ష కాలంలో సెప్టెంబరు మాసంలో అత్యధిక వర్షపాతం నమోదయినట్లు ఆదికారులు వెల్లడించారు. మండలంలో పత్తి 3100 , వరి 7800, మొక్కజొన్న 850, కంది 103, కూరగాయలు 350, అయిల్ ఫామ్ 550 ఎకరాలలో పంటలను సాగు చేశారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పలు పంట పోలాలు నీట మునిగాయి. సెప్టెంబర్ నెలలో ఒక్క రోజే సాధారణ వర్షపాతానికి మించి వర్షపాతం నమోదైంది. రానున్న రెండు రోజుల్లో బారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

శిథిలావస్థకు చేరిన గృహాలను వెంటనే ఖాళీ చేయాలి

- మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్



నవతెలంగాణ-సిద్దిపేట

శిథిలావస్థకు చేరిన గృహాలను ప్రజలు వెంటనే ఖాళీ చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ సూచించారు. ఆదివారం బుస్సాపూర్‌లోని రిసోర్స్ పార్క్, ఇర్కోడ్ వద్ద గల మాడర్న్ స్లాటర్ హౌజ్, లింగారెడ్డి పల్లి లోని కంపోస్టు యార్డ్ లో సేంద్రియ ఎరువు తయారీని పరిశీలించారు. గురు కృప కళాశాల వద్ద పెంకుటిల్లు వర్షాల కారణంగా గోడ కూలిపోవడంతో కమిషనర్ సంబంధిత స్థలానికి చేరుకొని, రోడ్డుపై పడిన గోడ మట్టిని తొలగింపజేసి, వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. టౌన్ ప్లానింగ్ సిబ్బంది వార్డులలో పర్యటిస్తూ శిథిలావస్థకు చేరిన గృహాలలో నివాసితులను గుర్తించి, సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. వార్డులలో పర్యటించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో సిబ్బందితో నీటిని తొలగింప చేశారు.

భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- ఎస్సై విజయ్ కుమార్



నవతెలంగాణ-ములుగు

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాన్నారు. వాగులకు, వంకలకు, విద్యుత్ స్తంభాలకు ప్రజలు దూరంగా ఉండాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండొద్దని సూచించారు. అంతే కాకుండా రైతులు ట్రాన్స్ఫార్మర్‌ల పట్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలన్నారు. వాహన దారులు కల్వర్టు, బ్రిడ్జిల వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలకు ఏమైనా ప్రమాద ఇబ్బందులు ఉంటే 100కు ఫోన్ చేయాలని తెలిపారు.

భారీ వర్షానికి గ్రామాలు జలమయం

- దుద్దెడ శివారులో తెగిపోయిన రోడ్డు



నవతెలంగాణ-కొండపాక

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పలు గ్రామాలు జలమయమయ్యాయి. దుద్దెడ శివారులో అంకిరెడ్డిపల్లి బందారం గ్రామాలకు వెళ్లే రోడ్డు వర్షపు నీటికి తెగిపోయింది. దాంతో ఆ రెండు గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామపంచాయతీ సిబ్బంది హెచ్చరిక చేస్తూ రోడ్డుపై ఎవరు వెళ్లకుండా తాడుతో అడ్డంగా కట్టారు. వర్షపు నీటికి పంట పొలాలన్నీ మునిగిపోయాయి. కొండపాక మండలం వెలికట్ట క్రాస్ రోడ్డు వద్ద చేర్యాల రోడ్డుపై వర్షపు నీరు నిలిచి వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు. పలు ఇండ్ల లోకి వర్షం నీరు చేరింది. అలాగే మండలంలోని బందారం గ్రామంలోని లోతట్టు ప్రాంతంలో సుమారు 10 ఇండ్లలోకి నీరు చేరడంతో ఇబ్బందులకు గురయ్యారు. అలాగే పలు గ్రామాల్లో ఇండ్లుపాక్షికంగా దెబ్బతిన్నాయి.

అంబేద్కర్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్‌గా శ్రద్ధానందం



నవతెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ శ్రద్ధానందం అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెగ్యులర్ డిగ్రీ, పీజీ కోర్సులకు సమానంగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో చదివిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలలో అన్ని అవకాశాలు ఉంటాయని, ఇంటిదగ్గర, ఉద్యోగులుగా పనిచేస్తూ ఇక్కడ చదువుకోవడానికి అవకాశం ఉందన్నారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు కౌన్సిలర్లు, స్టడీ సెంటర్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మునిసిపల్ చైర్ పర్సన్‌ను కలిసిన కమిషనర్



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పురపాలక సంఘం నూతన కమిషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన అశ్రిత్ కుమార్ చైర్ పర్సన్ కడవేర్గు మంజుల రాజనర్సుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సన్మానించారు.

శ్రావణ చివరి ఆదివారం శివాలయంలో పూజలు



నవతెలంగాణ-మర్కుక్

శ్రావణ మాసంలో ప్రతి రోజూ పవిత్రమైన రోజు అని బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు మ్యాకల కనకయ్య ముదిరాజ్ అన్నారు. శ్రావణమాసం చివరి ఆదివారం సందర్భం గా పాములపర్తి గ్రామంలో గల హనుమాన్ గుడిలో శివునికి అభిషేకం నిర్వహించి, ఘనంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేకల కనకయ్య , శ్యాంసుందర్ గుప్తా, లక్ష్మణ్ గుప్తా, కిషన్,తదితరులున్నారు.

పొంగిపొర్లుతున్న వాగులు చెక్ డ్యాములు



నవతెలంగాణ-మద్దూరు

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మద్దూరు, దూల్మిట్ట, మండలాల్లోని అన్ని గ్రామాలలో చెరువులు కుంటలు నిండి మత్తడిలు పారుతున్నాయి. అదేవిధంగా లింగాపూర్, దూల్మిట్ట, పెద్దవాళ్లలో భారీగా నీరు చేయడంతో చెక్ డ్యాములు మత్తడి పోస్తున్నాయి. ముస్త్యాల నుంచి మద్దూరు, నర్సాయపల్లి నుంచి గాగిలాపూర్, బైరాన్ పల్లి నుండి బెక్కల్, గ్రామాలకు వెళ్లే రోడ్లపై ఉన్న కల్వట్లు వాగులపై వర్షం నీరు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

వాగు ఉధృత ప్రవాహంతో రోడ్డు బంద్



నవతెలంగాణ-తొగుట

వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నందున రోడ్డు బంధు చేశామని తొగుట సిఐ ఎస్కె లతీఫ్ తెలిపారు. ఆదివారం వాగు గడ్డ వద్ద రెండు వైపులా రోడ్ ను బందు బారికేడ్లు, ముళ్ళ కంచె అడ్డు వేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీపీ ఆదే శానుసారం వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న సందర్భంగా వెంకట్రావుపేట నుండి వాగుగడ్డ కు వెళ్లే రోడ్ నిలిపివేశామని తెలిపారు. వెంకట్రావు పేట నుండి తొగుట, చందాపూర్ వెళ్లే గ్రామాల ప్రజలు వాహనదారులు రోడ్డు దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు.

అనారోగ్యంతో మాజీ ఎంపీపీ శారద మృతి



నవతెలంగాణ-కొండపాక

కొండపాక మండల మాజీ ఎంపీపీ అనంతుల శారద అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాదులో మృతి చెందారు. అంత్యక్రియలు మంగళవారం కొండపాకలో జరగనున్నాయి. 2002లో గ్రామ సర్పంచిగా, 2006లో కొండపాక ఎంపీపీగా పని చేశారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తపరిచి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గుర్తుతెలియని వాహనం ఢీకొని చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘట గజ్వేల్ మండలం రిమ్మనగూడ గ్రామ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానిక సీఐ బి. సైదా వివరాల ప్రకారం. గుర్తు తెలియని వ్యక్తిని వాహనం ఢీకొట్టడంతో మండలంలోని రిమ్మనగూడ సమీపంలో పడిపోయాడు. అటుగా వెళ్లిన స్థానికులు గమనించి విషయాన్ని పోలీసులకు అందజేశారు. విషయాన్ని తెలుసుకున్న సీఐ సైదా సంఘటన స్థలానికి చేరుకుని అతనిని గజ్వేల్ గవర్నమెంట్ హాస్పిటల్ తరలించి, చికిత్స అందించారు. బలమైన గాయాలవడంతో అధిక రక్తస్రావం జరిగి చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుని వయస్సు 65 నుంచి 70 సంవత్సరాలు ఉంటుంది. తన వెంట్రుకలు జడ లాగా కట్టి ఉన్నాయి. మృతుడు గోధుమ కలర్ టీ షర్టు, నలుపు రంగు గీతలు ఉండి, లైట్ బ్లూ కలర్ లుంగీ కట్టుకొని ఉన్నాడు. మృతుని 48 గంటల పాటు గజ్వేల్ గవర్నమెంట్ హాస్పిటల్ లో మార్చురీలో భద్రపరచడం జరిగింది. మృతుడి వివరాలు తెలిస్తే వెంటనే 8712667331, 87126 67460, గజ్వేల్ పోలీసులకు సమాచారం అందించాలని గజ్వేల్ సీఐ సైదా తెలిపారు.

అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తాం

- త్వరలో నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారం
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ అభివృద్ధి విషయంలో ఒక లక్ష్యంతోనే పనిచేస్తామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. ఆదివారం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం అధికార ప్రకటన రావడంతో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకుపోయి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమించేందుకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోగా వెంటనే స్పందించి ఉత్తర్వులు జారీ చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆదేశాలు ఇవ్వడంతో అప్పటికప్పుడే మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కాంగ్రెస్ హయాంలో గజ్వేల్ అభివృద్ధి చెందుతుందని గతంలో కాంగ్రెస్ లోనే అభివృద్ధి చెందిందని ఆయన గుర్తు చేశారు. రైతు సంక్షేమం కోసం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ పని చేస్తుందని ఆయన అన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ వారిని ఎప్పటికీ పార్టీ అధిష్టానం మరువదని ఆయన అన్నారు. పార్టీని నమ్ముకొని ఉన్నవారికి ద్రోహం చేసే అవకాశం లేదని ఆయన చెప్పారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని ఆయన చెప్పారు. రైతు రుణమాఫీ రైతులకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఆగస్టు 15లోగా మూడు విడతల రుణమాఫీ చేసినట్లు ఆయన గుర్తు చేశారు. ప్రతిపక్ష నాయకులు కావాలని విమర్శలు చేస్తున్నారని తాము వాటిని పట్టించుకోమని అభివృద్ధితో ముందుకు వెళ్తామన్నారు. గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు చేసి ప్రజల మన్నలు పొందుతామన్నారు.



త్వరలోనే నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమాలు చేపడతామని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా చైర్మన్‌గా ఒంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా సర్దార్ ఖాన్‌లను నియమించినట్లు ఆయన తెలిపారు. మార్కెట్ కమిటీ సభ్యులుగా నర్సింలు గౌడ్, అబ్దుల్ వహీద్, కరుణాకర్ రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్ గౌడ్, భాను ప్రియా, వెంకటస్వామి, నరసింహారెడ్డి, మహంకాళి శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, సింగిల్ విండో చైర్మన్ వెంకటేశం గౌడ్, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మార్కెట్ కార్యదర్శి జాన్ వెస్లీ ఉన్నారు.

పాత ఎంపీడీవో కార్యాలయం వద్ద కూలిన గోడ

- మున్సిపల్‌లో ముంచెత్తిన భారీ వర్షం
- పలు కాలనీలు జలమయం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పలు కాలనీలు జలమయంగా మారాయి. శనివారం రాత్రి నుంచి ఆదివారం సాయంత్రం వరకు కురిసిన భారీ వర్షాలకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డులు, చెరువులు, కుంటలుగా తలపిస్తున్నాయి. స్థానిక 16వ లక్ష్మీ ప్రసన్న నగర్ వార్డులో ప్రధాన రోడ్డు గుండా వర్షం నీరు మురికి కాలువ నుంచి రోడ్డుపైకి భారీగా వచ్చి పక్క వీధిలోకి వెళ్ళిపోతుంది. అదేవిధంగా ఎనిమిదో వార్డులో పాత ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ గోడ చెట్టు కూలి పోయింది. గోడ కూలి రోడ్డుకు అడ్డంగా పడడంతో స్థానిక మున్సిపల్ శాఖ కమిషనర్ గోల్కొండ నరసయ్య, చైర్మన్ రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్ సంఘటన స్థలానికి చేరుకొని మున్సిపల్ సిబ్బందిని రంగంలో దించి చెట్లను తొలగించారు. అదే వార్డులో ఉన్న మరికొన్ని పాత గోడలను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్ వార్డు కావడంతో సంఘటనలోనే సాయంత్రం వరకు ఉండి పనులు చేయించారు. అదేవిధంగా మున్సిపల్ పరిధిలోని 19,7,2,14,1, తదితర వార్డులో వర్షం నీరు నిండి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. 19వ వార్డులో నివసిస్తున్న వారి గుడారాల్లోకి వర్షం నీరు చేరడంతో వారు మున్సిపల్ కార్యాలయంకు వచ్చి చైర్మన్ రాజమౌళి , కమిషనర్ గోల్కొండ నరసయ్య, స్థానిక కౌన్సిలర్ గుంటకు శిరీష రాజుల దృష్టికి తీసుకువచ్చారు. వారిని మరోచోటికి తరలించేందుకు చర్యలు తీసుకున్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రధాన రహదారి పొడుగునా వర్షం నీరు నిలిచి ఉంది. గజ్వేల్ పట్టణం నుంచి తూప్రాన్ రోడ్డు వరకు వర్షం నీరు రోడ్డుపై నిలిచి ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో దాదాపు పది వార్డులు జలమయంలో ఉన్నాయి. లక్ష్మీ ప్రసన్న నగర్‌లో వరదరాజు పంతులు ఏరియా పూర్తిగా వర్షం నీరుతో నిండిపోయింది. ఇంటి నుంచి బయటకు రావటానికి వీలు లేకుండా వర్షం నీరు రోడ్డుపైనే నిలిచిపోయింది. అక్కడ నివసిస్తున్న ప్రజలు రోడ్డుపైకి రావాలంటే ఇబ్బందిగా ఉంది. మున్సిపల్ సిబ్బంది రంగంలో చర్యలు తీసుకుంటున్నారు. పలు వీధుల్లో కౌన్సిల్ సభ్యులు వారి వారి ఏరియాలో పరిశీలనలు చేసి మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకువస్తున్నారు. మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మున్సిపల్ అధికారులు పలు వార్డులను పరిశీలించారు. వర్షం నీరు నిలిచిన చోట బయటకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. పలుచోట్ల విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. ఆఫీసర్స్ కాలిలో విద్యుత్ తీగలు తెగిపడ్డాయని కాలనీ వాసులు తెలిపారు. అదేవిధంగా పలుచోట్ల చెట్లు విరిగిపోయి రోడ్లపై పడ్డాయి. వాటిని మున్సిపల్ సిబ్బంది తొలగిస్తున్నారు. ఎడతెరిపి కురుస్తున్న వర్షం వల్ల ప్రజలు చిరు వ్యాపారులు ఇబ్బందులకు గురవుతున్నారు.

జోరుగా వర్షం..

- నేలకొరిగిన పురాతన వేప చెట్టు
- వర్షపు నీరుతో పొంగిపొర్లిన డ్రైనేజీలు, ఈదులవాగు
- సుమారు 70.0 మీ.మీ.వర్షపాతం నమోదు
- నిండుకుండను తలపిస్తున్న చెరువులు, కుంటలు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పురాతన వేప చెట్టు ఆదివారం నేలకొరిగింది. రాత్రి నుంచి జోరుగా కురుస్తున్న వర్షం దృష్ట్యా మండలంలో సుమారు 70.0 మీ.మీ వర్షపాతం నమోదైంది. వర్షపు నీటి తాకిడికి సుమారు 70 ఏళ్ల పురాతన చెట్టు నేలకొరిగింది. దీంతో గ్రామ పంచాయతీ కార్యాలయం అవరణ బోసిపోయి కళ తప్పింది. ఉపాధ్యాయుడు నూర్ మహమ్మద్ గ్రామ పంచాయతీ కార్యాలయంతో పాటు బాలికల పాఠశాలలో వేప చెట్లు నాటినట్లు గ్రామస్తులు తెలిపారు. మండలంలోని అయా గ్రామాల్లో చెరువులు, కుంటలు నిండుకుండను తలపిస్తున్నాయి.

తప్పిన ప్రమాదం..

నిత్యం రద్దిగా ఉండే బస్టాండ్ ప్రాంతం జోరుగా కురుస్తున్న వర్షానికి జన సంచారం లేదు. వేప చెట్టు నేలకొరిగే సమయంలో జన సంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఊపిరిపిల్చుకున్నారు. వేప చెట్టు గ్రామ పంచాయతీ కార్యలయంపై పడితే ధ్వంసమయ్యేదని పలువురు తెలిపారు.



ప్రమాదకరంగా మరో వేపచెట్టు

గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఇరువైపుల రెండు పురాతన వేప చెట్లు ప్రత్యేక కళను సంతరించుకున్నాయి. ఒక వేప చెట్టు నేలకొరగగా మరో వేప చెట్టు ప్రమాదకరంగా మారింది. అధికారులు ప్రత్యేక చొరవ చూపి ప్రమాదకరంగా మారిన వేప చెట్టును తొలగిస్తారా? లేక ప్రత్యామ్నాయ మార్గం చూస్తారా? వేచి చూడాల్సిందే.

పొంగిపొర్లిన డ్రైనేజీలు..

మండల కేంద్రంలోని డ్రైనేజీలు వర్షపు నీరుతో నిండుకుని పొంగిపోర్లాయి. దీంతో ప్రధాన రోడ్డుపై వర్షపు నీరు ప్రవహించి వాగును తలపించింది.

పొంగిపొర్లుతున్న ఈదులవాగు

బెజ్జంకి క్రాసింగ్ నుంచి మండల కేంద్రానికి రాకపోకలు సాగించే ప్రధాన రోడ్డుపై ఈదులవాగు నీటి ప్రవహంతో పొంగిపొర్లుతుంది. మాజీ సర్పంచ్ టేకు తిరుపతి గ్రామ పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేసి వాగు ఉధృతిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుండా ముందస్తు చర్యలు చేపట్టి పర్యవేక్షించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ అందుబాటులో పెట్టి పంచాయతీ సిబ్బంది ప్రయాణికులను వాగు దాటిస్తున్నారు. పోలీసులు వాగు ఉధృతి వద్ద పర్యవేక్షించారు.

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతాం

- సీఎం రేవంత్ రెడ్డి ఆశయాలకు అనుగునంగా పనిచేద్దాం
- గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



నవ తెలంగాణ- గజ్వేల్

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా సర్దార్ ఖాన్ తోపాటు డైరెక్టర్లను ప్రభుత్వం ప్రకటించగా, ఆదివారం వారిని ఘనంగా సత్కరించి మాట్లాడారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వచ్చే అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పంచాయతీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతుందని ఆయన పేర్కొన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఉన్న రెండు మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవాసం చేసుకుంటుందని ఆయన తెలిపారు. అదే దృష్టితో పనిచేస్తున్నామన్నారు. వ్యవసాయ ఆదారిత ప్రాంతం కాగా, ఇక్కడ పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించే బాధ్యత పాలక మండలిపై ఉందని స్పష్టం చేశారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుపడుతుందనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి ఏకకాలంలో రూ రెండు లక్షల పంట రుణమాఫీ చేయగా, వివిధ కారణాలతో రుణమాఫీ వర్తించని రైతులకు సైతం న్యాయం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో రైతుల పాత్ర ఎంతో ఉంటుందని, దానిని దృష్టిలో పెట్టుకొని ఆర్థికంగా వారు మరింత బాగుండాలని ఆకాంక్షించారు. ఆలాగే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ఇందుకోసం తన వంతు పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత గౌరవం దక్కుతుందని, గజ్వేల్ అభివృద్ధిలో అందంం భాగస్వాములవుదామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గంగిశెట్టి రాజు, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా నేత సమీర్, మాజీ కౌన్సిలర్లు సుభాష్ చంద్రబోస్, నంగునూరి సత్యనారాయణ గుప్త, ఏఎంసీ డైరెక్టర్లు ఉప్పల శ్రీనివాస్ గుప్త, సముద్రాల హరినాథ్ గుప్త, మహంకాళి శ్రీనివాస్ గుప్త, డాక్టర్ వహీద్, కరుణాకర్ రెడ్డి, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, రామా గౌడ్, వెంకట స్వామి, నర్సింహరెడ్డి, నేతలు జహీర్, గాడిపల్లి శ్రీనివాస్, బలరాం, శివారెడ్డి, ఆజ్గర్, వెంకట్ గౌడ్, రాజేశం, రమేష్ గుప్త, అయిత సత్యం గుప్త, నవీన్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్ జలమయం

- భారీ వర్షంతో షాపుల్లోకి చేరిన నీరు
- పొంగిన వాగులు, నిలిచిన రాక పోకలు
- ప్రత్యేక చర్యలు చేపట్టిన పోలీసులు, మున్సిపల్ చైర్మన్
- ఇంట్లోకి చేరిన నీరు.. వృద్దులకు ఆశ్రమం కల్పించిన మాజీ సర్పంచ్



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్‌లో కురుస్తున్న భారీ వర్షానికి హుస్నాబాద్ జలమయం అయింది. రెండు రోజులు కురిసిన వర్షానికి రోడ్లన్నీ జలమయం కావడంతో నీరు పట్టణంలోని షాపుల్లోకి చేరింది. దీంతో కిరాణం, ఫర్టిలైజర్ వివిధ షాపుల్లోకి వరద నీరు పోవడంతో షాపులన్ని నిండుకుండల్లా మారాయి. రోడ్లన్నీ జలమయం కావడంతో వాహనదారులు, పట్టణ ప్రజలు, పనులపై పట్టణానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్, మల్లె చెట్టు చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తా రోడ్లను జలమయమయ్యాయి. భారీ వర్షంతో ఆర్టీసీ డిపో ప్రహరీ గోడ కూలింది. హుస్నాబాద్ పరిధిలోని చెరువులన్నీ మత్తడి దూకడంతో చూసేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో వెళ్లారు. కొంతమంది యువకులు, మచ్చ కారులు మత్తడిల వద్ద చేపలను పట్టారు. వాహనాల రాకపోకలు పట్టణ ప్రజలకు ఇబ్బంది లేకుండా వరద నీరు వెళ్లేలా పోలీసులు, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత, కమిషనర్ మల్లికార్జున్‌లు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్ళవద్దని సూచనలు చేశారు. హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి, పందిల్ల, మీర్జాపూర్, గాంధీనగర్ , పోతారం, మాలపల్లితో పాటు పలు గ్రామాలలో భారీ వర్షాలతో చెరువులు కుంటల నుండి మత్తడులు దూకాయి. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు మత్తడి పడటంతో పందిళ్ళ వాగు పై వరద నీరు పోవడంతో రాకపోకలు నిలిచిపోయాయి. హుస్నాబాద్ సీఐ శ్రీనివాస్ ,ఎస్ఐ మహేష్ వాగులు పడుతున్న గ్రామాలను సందర్శించి వాహనాలు రాకపోకలను పర్యవేక్షించారు. పందిల్ల గ్రామంలో హైవే రోడ్డు పనులలో రోడ్డు హైట్ లేవడంతో వర్షం నీరు ఇండ్లల్లోకి చేరింది. దీంతో గ్రామ మాజీ సర్పంచ్ తొడేటి రమేష్ వృద్దులకు గ్రామంలోని సొసైటీలో ఆశ్రమం కల్పించారు.

15న సిద్దిపేట పట్టణంలో రాష్ట్ర కుమ్మర్ల సమావేశం

- ఆల్ ఇండియా, రాష్ట్ర కుమ్మరి సంఘం కన్వీనర్ దరిపల్లి చంద్రం



నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట పట్టణంలోని హౌజింగ్ బోర్డులోని రత్నదీప్ వద్దగల శ్రీ చైతన్యస్కూల్ లో రాష్ట్ర స్థాయిలో వివిధ రంగాలలో సేవలందిస్తున్న రాష్ట్ర స్థాయి కుమ్మర్లతో ఈ నెల 15వ తేదిన సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా, తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రధాన నాయకులు, కన్వీనర్ దరిపల్లి చంద్రం తెలిపారు. ఆదివారం అయన మాట్లాడుతూ సెప్టెంబర్ 5 టీచర్స్ డే సందర్భంగా 15న తెలంగాణలో ఉన్న ప్రభుత్వ, ప్రవేట్ టీచర్స్, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు, రిటైర్డ్ అయిన టీచర్స్, ఉద్యోగస్తులు, అంగన్ వాడి టీచర్స్, యూనివర్సిటీ, ఇంజినీరింగ్, మెడికల్, నర్సింగ్, జూనియర్ డిగ్రీ, కాలేజిలలో పనిచేస్తున్న లెక్చరర్స్, ప్రొఫెసర్లు, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., ఒకేషనల్ కోర్సు, బి.ఎడ్., ఎం.ఎడ్, డైట్ కాలేజీలలో పనిచేస్తున్న టీచర్స్, వయోజన విద్య నాన్ ఫార్మర్ ఎడ్యుకేషన్ పనిచేస్తున్న ఉద్యోగస్తులు, ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ, డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, డిస్టెన్స్ ఎడ్యుకేషన్లో పనిచేస్తున్న టీచింగ్ కౌన్సిలర్స్, స్థానిక సంస్థలలో పోటీచేసి గెలిచిన, ఓడిపోయిన వారు, ఇంతకముందు గెలిచి పనిచేసిన వారు ఎం.ఎల్.ఎ., ఎం.పి, ఎం.ఎల్.సి. లలో పోటీ చేసిన వారు, కౌన్సిలర్స్ గా, కార్పోరేటర్స్ గా ఇంతకముందు గెలిచిన, ఓడిపోయిన వారు, సామాజిక కార్యకర్తలు మన కులంలో పుట్టి, ఎస్.సి., ఎస్.టి., బి.సి. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం పనిచేస్తున్న మన కులం వారు ,అలాగే మన కుల సంఘాలను నడిపిస్తున్న నాయకులు, మన కులం కోసం పనిచేస్తున్న మహిళా సంఘాలు, వికలాంగుల సంఘాలు, కుల వృత్తి చేస్తున్న కులస్తులు, పత్రికా విలేకర్లు, రాజకీయ పార్టీలో పనిచేస్తున్న మన కులస్తులు ఈ సమావేశానికి రావాలని, వారిని సన్మానించడం జరుగుతుందని తెలిపారు. 15న ఉదయం 10 గం.ల నుంచి సాయంత్రం 6 గం.ల వరకు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉదయం గం. 9ల నుంచి వచ్చిన వారి పేర్లు నమోదు చేసుకోవటం జరుగుతుందని, మరిన్ని వివరాలకు 9392500016 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అధికారులందరూ అలర్ట్‌గా ఉండాలి

- కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ



నవ తెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేటలో కురుస్తున్న వర్షం వల్ల నియోజకవర్గ రైతులు, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులందరూ అలర్ట్‌గా ఉండాలని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పట్టణాలు, గ్రామాలలో తిరిగి ప్రజలకు ఏదైనా అవసరం ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రజలందరూ అవసరమైతే తప్ప బయటికి వెళ్ళొద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి కురుస్తున్న వర్షంపై అధికారులందరినీ అలర్ట్ చేసారన్నారు. సిద్దిపేట జిల్లాలో కురుస్తున్న వర్షం పై ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహలు జిల్లాల కలెక్టర్లతో సమీక్షిస్తున్నారని, ప్రజలు ఎవరు కూడా అధైర్యపడవద్దన్నారు. చెరువుల వద్దకు చేపలు పట్టేందుకు ఎవరు కూడా వెళ్ళవద్దని కోరారు.

వర్షానికి కూలిన ఇల్లు



నవతెలంగాణ-మద్దూరు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి మండలంలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన బోయిని రజిత, ఇల్లు ఆదివారం ఉదయం ఒక్కసారిగా కుప్పకూలింది. వర్షానికి ఇల్లు కూలిపోవడంతో తనకు ఉండేందుకు ఇల్లు లేదని బాధితురాలు బోరున విలపించారు. ప్రభుత్వం వెంటనే తనకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కోరారు.



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం కపూర్ నాయక్ తండా పరిధిలోని పూసల తండాలో కురుస్తున్న వర్షాలకు ఆదివారం బాదావత్ బీమా నాయక్ (40) పెంకుటిల్లు కూలిపోయింది. ఈ సమయంలో ఇంట్లో భీమా నాయక్ తల్లి శాంతమ్మ (60), భార్య రమ (37), కుమారుడు మహేష్ (19), కూతురు జానకి (16)నివాసం ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదం ఏమి జరగలేదు కానీ, ఎక్కడ ఉండాలో తెలియక భయాందోళనకు గురవుతున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని కోరుతున్నారు.



నవతెలంగాణ-బెజ్జంకి

జోరుగా కురుస్తున్న వర్షానికి మండల పరిధిలోని రేగలపల్లి, పెరుక బండ గ్రామాలకు చెందిన తాళ్ల ప్రసాద్,కొంపల్లి రాములు పెంకుటిండ్లు ఆదివారం కూలిపోయాయి. ప్రభుత్వాది . కారులు స్పందించి అదూకోవాలని బాధిత కుటుంబాలు విజ్ఞప్తి చేశారు.

వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- తహసీల్దారు ఆరిఫా



నవతెలంగాణ-మర్కుక్

గత రెండు రోజులగా ఎడతెరిపి లేకుండా కురుస్తు వర్షాలతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మర్కుక్ తహసీల్దారు ఆరిఫా సూచిం చారు. ఆదివారం ఆమె పలు గ్రామాలను,మండల కేంద్రమైన మర్కుక్ కెజిబివి పాఠశాలను సందర్శించారు. అనంతరం పాఠశాల విద్యార్థినీలకు ఫుడ్ సెఫ్టీపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాల అవరణలో వర్షం కారణంగా నీళ్ళు నిలవడంతో సహాయక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిథిలావస్థలో ఉన్న పురాతన కట్టడాలు ఇళ్లలోని ప్రజలు గ్రామ అధికారుల సహాయంతో సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని కోరారు.వర్షానికి చిన్న చిన్న కుంటలు,చెరువులోకి భారీగా నీరు చేరుతుండటంతో పెద్దలు తమ పిల్లలను అటువైపు వెళ్ళనివ్వకుండా చూడాలని సూచించారు. తడిసిన విద్యుత్ మీటర్లను ముట్టుకోవద్దని ,స్విచ్ బోర్డులను తకావద్దని పొడిగా ఉన్న చిన్న కర్రతో లేదా ప్లాస్టిక్ వస్తువుతో స్విచ్ లను వేయాలన్నారు.

నవ తెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 02 సెప్టెంబరు 2024 | www.navatelangana.com

వాగులా మారిన బోడిగపల్లి రోడ్డు



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం బోడిగపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్డు పూర్తిగా వాగులా మారిపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం రోడ్డుపై బైఠాయించి తారు రోడ్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తుడు గట్టు బాబు మాట్లాడుతూ..గత పది సంవత్సరాల నుంచి రోడ్డు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, చిన్న వర్షం పడితే చాలు రోడ్డు అంతా వాగులా మారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత 10ఏళ్ల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే సతీష్ కుమార్‌కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కనీసం పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. వెంటనే రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి తారు రోడ్డు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పిట్టల సంతోష్, ప్రభాకర్ రావు, పెద్దిరాజు, మేడవేణి వినోద్, జంగపెల్లి సురేష్, తదితరులు, పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో ఇండ్లలోకి చేరిన నీరు



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

గజ్వేల్ మండలంలో ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. ఆదివారం తెల్లవారుజామున మొదలుకొని అర్ధరాత్రి వరకు వర్షం కురుస్తూనే ఉంది. భారీ వర్షం కురవడంతో మండల పరిధిలోని జాలిగామ, అక్కారం, శ్రీగిరిపల్లి, దాతర్ పల్లి, రిమ్మన గూడ, బూరుగుపల్లి, దాచారం, అహ్మదీపూర్, గ్రామాలలో భారీ వర్షం కురిసింది. వాగులు, చెరువులో భారీగా నీరు చేరడంతో నిండుకుండలా కనిపిస్తుంది. ఇప్పటికే పెట్రోల్ బంక్, రహదారులు, మురికి కాలువలు, పూర్తిగా వరద నీరుతో జలమాయంగా మారాయి. ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి పూర్తిగా జలమయంగా మారింది. వరదనీరు భారీగా రావడంతో గంటసేపు ఎక్కడ వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. వరద నీరు ఉధృతంగా రావడంతో వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా చర్యలు తీసుకున్నారు. అధికారులు మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు.

నేడు విద్యాసంస్థలకు సెలవు



- జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేట కలెక్టరేట్

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలన్నింటికి సోమవారం సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి తెలిపారు.

పారే నీటిలో ప్రయాణం ప్రమాదం



- సీపీ అనురాధ

నవతెలంగాణ-చిన్నకోడూరు

పొంగిపొర్లి ప్రవహిస్తున్న నీటిలో ప్రయాణం ప్రమాదకరమని సిద్దిపేట పోలీస్ కమీషనర్ డా. అనురాధ అన్నారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం రాముని పట్ల నుంచి గోనెపల్లి, సికింద్లాపూర్ వాగు రోడ్డుపై నీరు ప్రవహిస్తుండటంతో సిద్దిపేట సి.పి అనురాధ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీవ్ర వర్షాభావం నేపథ్యంలో రోడ్డుపై నీరు ప్రవహిస్తుండటంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రవహిస్తున్న మోకాలి నీటిలో ప్రయాణం చేయవద్దని వాహనదారులకు సూచించారు. సి.పి వెంట సిద్దిపేట సి.ఐ శ్రీనివాస్, చిన్నకోడూరు ఎస్ఐ బాలకృష్ణ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

బస్సును ఢీ కొట్టిన కారు ముగ్గురికి గాయాలు







నవతెలంగాణ-కొండపాక

కొండపాక శివారులో రాజీవ్ రహదారిపై ఆదివారం ఆర్టీసీ బస్సును కారు ఢీ కొట్టిన సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన పలువురు కొండపోచమ్మ దేవాలయానికి కారులో వెళ్తున్న క్రమంలో ముందుగా వెళ్తున్న ఆర్టీసీ బస్సును ఢీ కొట్టింది. దాంతో కారులో ప్రయాణం చేస్తున్న నాగరాజు, నర్సింలు, లక్ష్మన్ లకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న టోల్ గేట్ అంబులెన్స్ సిబ్బంది పరశురాములు, రాకేష్ చేరుకొని వారికి ప్రథమ చికిత్స చేసే సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

నవతెలంగాణ-చేర్యాల

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. చేర్యాల అంగడి బజార్,బస్టాండ్,గాంధీ సెంటర్ వద్ద భారీగా వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాడూర్ వాగు అలుగుపారుతుంది. ఇదిలా ఉంటే చేర్యాల ప్రాంతంలో 35మిమి ల వర్షపాతం నమోదు అయినట్లు తెలిపారు...

పొట్లపల్లిలో ప్రత్యేక పూజలు చేసిన గ్రామస్తులు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

పొట్లపల్లి శ్రీ స్వయంభూ రాజేశ్వర స్వామి దేవస్థానంలో రాజేశ్వర స్వామి భూమి నుంచి ఉద్భవించిన మాస శివరాత్రి సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇవో కిషన్ రావు, అర్చకులు వాసుదేవ శర్మ , సతీష్, నరసింహమూర్తి, పరమేశ్వరు, దీపక్ మిశ్రా ,కానుగుల మోహన్ , పోగుల సంతోష్, కర్ర రవీందర్ రెడ్డి, కోమ్మర నరసింహారెడ్డి, దుబాయ్ శీను, మల్లేశం, శ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు .

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-మర్కుక్

మండల కేంద్రమైన మర్కుక్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి 2008-2009 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మర్కుక్ పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల దశలో చేసిన చిలిపి చేష్టలు, గత స్మృతులను జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒక్కరినొక్కరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.పూర్వ విద్యార్థులు అందరు కలసి కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామకృష్ణారావు, వందన, పద్మారెడ్డి,రాజయ్య,లక్ష్మణస్వామి,యాదగిరి,పూర్వ విద్యార్థులు తదితరులున్నారు.

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అప్పగింత



నవతెలంగాణ-కొండపాక

పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) తో బాధితునికి కుకునూర్ పల్లి ఎస్ ఐ పి శ్రీనివాస్ అందజేశారు. కుకునూర్ పల్లి మండలం మంగోల్ గ్రామానికి చెందిన పోచమైన లింగం కొన్ని రోజుల క్రితం మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నట్లు తెలిపారు. బాధితుడు వెబ్ సైట్లో చేసిన ఫిర్యాదు ఆధారంగా సీఈఐఆర్తో ఆ ఫోన్లను రికవరీ చేసుకుని ఆదివారం బాధితులకు అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు. వెబ్ సైట్లో ఫిర్యాదు చేయలేని వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయొచ్చని ఆయన సూచించారు.

ఎగువ ప్రాంతంలో వర్షం




- పారుతున్న పెద్దవాగు
- నిండిన చెక్ డ్యాములు

నవతెలంగాణ-నంగునూరు

ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు ఖాత, ఘణపూర్, అక్కెనపల్లి గ్రామ శివారు ప్రాంతాల్లో ఉన్న పెద్ద వాగు నిండి ప్రవహిస్తుంది. కుండపోత వర్షాలకు మాత్రమే తడిసి ముద్దయ్యే నంగునూరు పెద్ద వాగును ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు జల రికార్డుగా సంతరించుకుంది. గత రెండు సంవత్సరాల క్రితం యాసంగి కాలంలో కాళేశ్వరం ప్రాజెక్టు సాకారం వల్ల రంగనాయక సాగర్ నుండి పెద్ద వాగులోకి నీరు మళ్ళించారు. సిద్దిపేట నియోజకవర్గం నంగునూరు మండలంలోని పెద్ద వాగును గోదారమ్మ మండుటెండల్లో ముద్దాడి పరవళ్ల తొక్కింది. రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద వాగు పరిసర ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. వాగు పై నిర్మించబడిన తొమ్మిది చెక్ డ్యాంలు నిండాయి. మండలంలో ఉన్న 9 చెక్ డ్యామ్‌లో నీరు చేరడంతో రైతులు, ఆయకట్టుదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా కేసి గుప్తా జయంతి వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

కే సి గుప్తా జయంతి సందర్భంగా సిద్దిపేట వాసవి క్లబ్, యూత్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కేసి గుప్త విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించారు. వాసవి క్లబ్ ప్రతినిధులు క్యాస బాలయ్య, చింత రాజేంద్రప్రసాద్, మూడ మల్లికార్జున్, పోశెట్టి ప్రసాద్ లను సన్మానించారు. పదిమంది నిరుపేదలకు 10 కిలోల చొప్పున బియ్యము, 11 మందికి 300 చొప్పున పెన్షన్ అందించారు. ఈ సందర్భంగా ఐపీసీలు గంప కృష్ణమూర్తి, పుల్లూరి శివకుమార్ లు మాట్లాడుతూ దాతలు చింత రాజేంద్రప్రసాద్, రాజూరి చంద్రశేఖర్, పుల్లూరి శశాంక్, కాసనగుట్టు శ్రవణ్ కుమార్‌ల సహాయంతో నిరుపేదలకు సేవలు అందించినట్లు తెలిపారు. వాసవి క్లబ్, యూత్ క్లబ్ వారు ఈ సంవత్సరంలో 240 రోజులకు 200కు పైగా సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జడ్ సి తోడుపునూరి కృష్ణవేణి, వాసవి క్లబ్ అధ్యక్షులు చకిలం రవి, యూత్ క్లబ్ అధ్యక్షులు అర్వపల్లి హరి కిరణ్, విశ్వం, నాగేందర్, భాస్కర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేట జిల్లాలో వర్ష బీభత్సం

- ఆదివారం గంటన్నర వ్యవధిలో 3.4 సెంటీమీటర్ల వర్షం



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా శనివారం ఉదయం 8 గంటల నుంచి అదివారం ఉదయం 8 గంటల వరకు సరాసరి 7.2 సెంటీమీటర్ల వర్షపాతం నమైదైంది. ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి 10 గంటల వరకు గంటన్నర వ్యవధిలో 3.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది. 2024 జూన్ 1 నుంచి సెప్టెంబర్ 1వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 62.7 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో సాధారణ వర్షపాతం 46.7 సెంటీమీటర్ల కాగా 34.1 శాతం అధిక వర్షపాతం నమోదైనట్లు జిల్లా వాతవరణ శాఖ అధికారులు తెలిపారు. కొమురవెల్లి, దుల్మిట్ట, నంగునూర్, మద్దూర్, జగదేవపూర్, మర్కూక్, కోహెడ, చిన్నకోడూరు, కుకునూరు పల్లి, కొండపాక, తొగుట, గజ్వేల్, బెజ్జంకి, వర్గల్, రాయ పోల్, ములుగు, అక్కన్నపేట, సిద్దిపేట అర్బన్ మండలాల్లో భారీ వర్షపాతం నమోదైంది. చేర్యాల, నారాయణరావు పేట, సిద్దిపేట రూరల్, దౌల్తాబాద్, దుబ్బాక, మిరుదొడ్డి, అక్బర్ పేట భూంపల్లి మండలల్లో మోస్తరు వర్షపాతం నమోదు కాగా హుస్నాబాద్ మండలంలో తేలికపాటి వర్షపాతం నమోదైంది.

మండలాల వారిగా వర్షపాతం వివరాలు....

సిద్దిపేట జిల్లాలో సరాసరి 7.2 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. అక్కన్నపేట మండలంలో అత్యధికంగా 10.7 సె.మీ వర్షపాతం నమోదు కాగా అత్యల్పంగా అక్బర్ పేట భూంపల్లి మండలంలో 2.5 సె.మీ వర్షపాతం నమోదైంది. దుబ్బాక మండలంలో 5.9 సె.మీ, సిద్దిపేట రూరల్ మండలంలో 6.1 సె.మీ, చిన్నకోడూరు మండలంలో 8.0 సె.మీ, బెజ్జంకి మండలంలో 7.0 సె.మీ, కొహెడ మండలంలో 8.5 సె.మీ, హుస్నాబాద్ మండలంలో 5.8 సె.మీ, నంగనూరు మండలం 9.7 సె.మీ, సిద్దిపేట అర్బన్ మండలంలో 7.4 సె.మీ, తొగుట మండలంలో 6.9 సె.మీ, మిరుదొడ్డి మండలంలో 5.7 సె.మీ, దౌల్తాబాద్ మండలంలో 5.4 సె.మీ, రాయపోల్ మండలంలో 5.8 సె.మీ, వర్గల్ మండలంలో 7.3 సె.మీ, ములుగు 6.5 సె.మీ, మర్కూక్ మండలంలో 7.7 సె.మీ, జగదేవ పూర్ మండలంలో 8.6 సె.మీ, గజ్వేల్ మండలంలో 6.7 సె.మీ, కొండపాక మండలంలో 7.7 సె.మీ, కొమురవెల్లి మండలంలో 9.5 సె.మీ, చేర్యాల మండలంలో 6.8 సె.మీ, మద్దూరు మండలంలో 8.4సె.మీ, నారాయణ రావు పేట మండలంలో 6.2 సె.మీ, దుల్మిట్ట మండలంలో 8.9 సె.మీ, కుకునూరుపల్లి మండలంలో 7.7 సె.మీ వర్షపాతం నమోదైంది. ఇప్పటి వరకు జిల్లా పరిధిలోని 26 మండల పరిధిలో 18 మండల్లో అత్యధిక వర్షపాతం నమోదు కాగా 8 మండల్లో సాధారణ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు విడుదల చేసిన గణాంకాల ప్రకారం తెలుస్తోంది.

భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలు, నిండిన చెరువులు



నవతెలంగాణ-రాయపోల్

భారీ వర్షాలకి చెరువులు, కుంటలు జలకల సంతరించుకొని నిండుకుండలా మారి మత్తడి దుంకుతున్నాయి. అధిక మొత్తంలో పంటలు నీట మునిగాయి. మండలంలో 66 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదయింది. రాయపోల్ మండల కేంద్రంలో లోతట్టు ప్రాంతాల కాలనీలకు వరద నీరు చేరింది.చిన్న మాసాన్ పల్లి బస్టాండ్ సమీపంలో రోడ్డుకు అడ్డంగా చెట్టు విరిగిపడటంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. రామారం మహాదేవుని చెరువు నిండి ఉదయపూర్ చెరువులోకి భారీ వరద నీరు రావడంతో వరి పంటలు నీటమునిగాయి. ఉదయ్ పూర్ చెరువు నిండుకుంది. టెంకంపేట చెరువు నిండి మత్తడి దుంకుతుంది. వడ్డేపల్లి జెండా గట్టు కుంట నిండి అలుగు పోరడంతో దిగువన ఉన్న ప్ర పంట నీట మునిగిపోయింది. రామారం- వడ్డేపల్లి రోడ్డు మరమ్మతు పనులు జరుగుతుండగా పూర్తిగా బురదమాయమై ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుంది. వర్షాల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

భారీ వర్షాలతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

- సమస్య ఉంటే టోల్ ఫ్రీ 08457230000 సంప్రదించాలి
- మంత్రి పొన్నం ప్రభాకర్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

జిల్లాలో రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జిల్లాలో భారీ వర్షం కురుస్తున్న నేపథ్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ రాజ్ తదితర అన్ని శాఖల అధికారులతో ఫోన్ ద్వారా జిల్లాలో పరిస్థితిని సమీక్షిస్తూ జిల్లా ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్నాయని అత్యవసరమైతే తప్ప బయటకు రాకుండా ఇండ్లలోనే క్షేమంగా ఉండాలని తెలిపారు. వర్షాల వలన వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, చెరువులు, కుంటలు తదితర అన్ని రకాలుగా నీటి వనరులు పూర్తిగా నిండి ఉన్నాయని చెప్పారు. అధికారులు ఎక్కడ నిర్లక్ష్యంగా వ్యవహారించవద్దన్నారు. జిల్లాలోని లో లెవెల్ వంతెనలు, కాజ్వేలను అధికారులు పరిశీలించి వాటి పైనుంచి నీరు ప్రవహించే వాటి వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనదారులు ప్రయాణించ కుండా పోలీస్ శాఖ వారు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో వరద నీరు వచ్చే ప్రాంతాలను స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు గుర్తించి ప్రజలను అప్రమత్తం చేసి అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన చర్యలకు ప్రజలు సహకరించాలని, ఏదైనా సమాచారం లేదా సహాయం కొరకు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ లోని 08457230000 టోల్ ఫ్రీ నెంబర్ ను ప్రజలు సంప్రదించాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి అన్న ప్రభాకర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

భారీ వర్షాలకు జలమయమైన కాలనీలు



నవతెలంగాణ-రాయపోల్

మండల కేంద్రంలో ఆదివారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు కాలనీలు, ఇండ్లలోకి భారీగా వర్షం నీరు చేరుతుంది. కాలనీలు జలమయమయ్యాయి. ప్రజలు బయటకు వెళ్లాలని పరిస్థితి. ఎక్కడ మురికి కాలువలు ఉన్నాయో, ఎక్కడ రోడ్లపై గుంతలు ఉన్నాయో తెలియని పరిస్థితులు ఉన్నాయి. శిథిలావస్థలో ఉన్న ఇల్లు కూలిపోతాయేమోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామాలలో సరైన డ్రైనేజీ నిర్మాణం చేపట్టక వరద నీరు ఇలా ఇండ్లలోకి వస్తున్నాయని తెలిపారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వరద నీటితో మురికి కాలువలు నిండిపోయి కాలనీలు జలమయమవుతున్నాయి. వెంటనే మురికి కాలువల మరమ్మతులు చేపట్టి ఇండ్లలోకి వరదనీరు రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అధిక వర్షాలతో కూలిన ఇండ్లు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

అధిక వర్షాల వలన మండలంలోని వివిధ గ్రామాలలో 12 ఇండ్లు కూలిపోయాయని ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మాచాపూరు రెండు బుస్సాపూర్ ఐదు వెంకటాపూర్ ఒకటి చిన్న గుండవెల్లి ఒకటి తోరణాల ఒకటి రాఘవపూర్ రెండు వర్షానికి కూలిపోయాయని తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వలన ప్రజలు పాత ఇళ్లల్లో ఉండరాదని వాటిని వెంటనే గమనించి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అదేవిధంగా చెరువులు కుంటలులోతట్టు ప్రాంతాలకు దగ్గరగా ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.

రాటు దేలిన రాజకీయాల్లో 'సర్దార్'

- గజ్వేల్ కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్



నవతెలంగాణ-గజ్వేల్

రాటు తేలిన గజ్వేల్ రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర వేసుకున్న రాష్ట్ర యువజన కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్ ఖాన్ నిజంగానే రాజకీయాల్లో ఆయన 'సర్దార్' అని అంటున్నారు. నియోజకవర్గ కేంద్రమైన గజ్వేల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సానుభూతి కుటుంబం నుంచి వచ్చిన సర్దార్ ఖాన్ కాంగ్రెస్ పార్టీకి కీలక నాయకులుగా మారి రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందారు. పదవుల, పైరవీల కోసం, కాంట్రాక్టర్ కోసం పార్టీ మారిన నాయకులు కాంగ్రెస్లో ఉన్నప్పటికీ సర్దార్ మాత్రం కాంగ్రెస్ పార్టీకి ఎన్ని కష్టాలు వచ్చినా వీడలేక పోయారు. 2014 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ నుంచి చాలామంది సీనియర్లు కేసీఆర్ సమక్షంలో పార్టీలో చేరిపోయారు. అయినా సర్దార్ ఖాన్‌కు బయటకు వెళ్లలేదు. మాజీ మంత్రి గీతారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వంశీ చందర్‌తోపాటు చాలామంది నాయకులు సర్దార్‌కు అండగా నిలబడ్డారు. కాంగ్రెస్ పార్టీలోనే ఉండాలని సూచనలు చేశారు. అందుకే గజ్వేల్ రాజకీయాల్లో సర్దార్ అని చర్చించుకుంటున్నారు.

సర్దార్ రాజకీయ ప్రస్థానం

2001లో ఎన్ ఎస్ వి ఐ జనరల్ సెక్రెటరీగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల గజ్వేల్ యూనిట్లో పనిచేశారు. 2002లో వైస్ ప్రెసిడెంట్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. 2003లో గజ్వేల్ టౌన్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులుగా పనిచేశారు. గజ్వేల్ నియోజకవర్గం మెదక్ పార్లమెంటు 2004లో జరిగిన ఎన్నికల్లో కీలక పాత్ర పోషించారు. మాజీ మంత్రి గీతారెడ్డి విజయానికి ఎంతో కృషి చేశారు. 2009లో గజ్వేల్ ఎమ్మెల్యేగా తొలిసారిగా పోటీ చేసిన నర్సారెడ్డి విజయానికి కృషి చేశారు. 2006లో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2008లో మెదక్ జిల్లా ఎన్ఎస్ యుఐ మెంబర్షిప్ డ్రైవింగ్ చైర్మన్‌గా ఎనిమిది సంవత్సరాలు పనిచేశారు. 2009లో మెదక్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. 2012లో గజ్వేల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. 2015లో తెలంగాణ యూత్ కాంగ్రెస్ పివైసి ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ విభాగంలో గరిష్ట ఓట్లు సాధించేలా అన్ని ఎన్నికల్లో ఆయన పనిచేశారు. అదే గుర్తింపు రాష్ట్రస్థాయిలో ఆయనకు వచ్చింది. 2014లో ఎంపీ ఉప ఎన్నికల్లో సర్దార్‌ఖాన్ ఒంటరిగా పోటీ చేసి గరిష్టమైన ఓట్లను నియోజకవర్గంలో సాధించడం గుర్తింపు తెచ్చిపెట్టింది. 2018లో పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో క్రియ శీలకంగా పనిచేశారు. 2023లో గ్రామాల వారిగా పార్టీ అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారు. టీం లీడర్‌గా ఎమ్మెల్యే ఎన్నికల్లో అధిక ఓట్లు సేకరించి పార్టీ అధిష్టానం దృష్టిలో పడ్డారు. గత 23 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో నిజాయితీగా పార్టీని బలోపేతం చేసేందుకు విధేయుడుగా పనిచేశారు. గజ్వేల్ నియోజకవర్గంలో కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ క్యాంపెయిన్ చేయడంలో సర్దార్‌కు పార్టీ అధిష్టానం వద్ద మంచి పేరు దక్కించుకున్నారు.

చెరువులు నిండటంతో మత్స్యకారుల్లో ఆనందం



నవతెలంగాణ-కోహెడ

రాష్ట్రవ్యాప్తంగా అల్పపీడన ప్రభావంతో ఆదివారం కురిసిన వర్షానికి చెరువులు మత్తడి దూకుతున్నాయి. మండలంలోని నాగ సముద్రాల ఊర చెరువు మత్తడి దూకి వరద కొనసాగుతోంది. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చామంతుల రాజమల్లయ్య మత్తడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విస్తారంగా కురుస్తున్న వర్షాలకు చెరువులు కుంటలు వాగులు వంకలు నిండి పారుతుండడంతో మత్స్యకారుల్లో ఆనందం వెల్లివిరుస్తోందని అన్నారు. మత్స్యకారులు మత్స సంపదను పెంపొందించుకొని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు అప్పీస చిరంజీవి, ఉపాధ్యక్షులు మౌటం వెంకటయ్య, కార్యదర్శి బైరి సాయిలు, డైరెక్టర్లు అప్పీస ప్రశాంత్, పండుగ స్వామి, సభ్యులు, పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న మోయతుమ్మెద వాగు

మండలంలోని బస్వాపూర్ మోయతుమ్మెదవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఏసీపీ సతీష్, ఎస్సై అభిలాష్, అధికారులు రహదారిని మూసివేశారు. సింగరాయ ప్రాజెక్ట్ ఉధృతంగా ప్రవహిస్తుంది, పలు గ్రామాలలో చెరువులు మత్తడి దూకుతూ అన్నదాతల ఆనందపరిచాయి. మండల కేంద్రానికి చెందిన ఎడ్ల రమేష్ ఇంట్లోకి నీరు చేరుకోవడంతో ఇంట్లోని వస్తువులు చెల్లచెదురయ్యాయి. పేద కుటుంబానికి చెందిన వారని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. అలాగే తంగళ్ళపల్లి గ్రామంలో 12వ వార్డు సమీపంలో పలువురి ఇండ్లలోకి వర్షాపు నీరు చేరుకోవడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కోన్నారు.

భారీ వర్షం

- నిండిన చెరువులు, కుంటలు
- ఎక్కడ వారు.. అక్కడే
- స్తంభించిన రాకపోకలు



నవతెలంగాణ-నంగునూరు

మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ఎక్కడ వారు అక్కడే జలదిగ్బంధంలో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. శుక్రవారం నుంచి నంగునూరు మండలంలో భారీ వర్షం కురిసింది.సోమవారం నంగునూరు మండలంలో 101.6 మీ. మీ వర్ష పాతం నమోదైంది. మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల వల్ల శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఉండకూడదని రెవెన్యూ అధికారులు వెల్లడించారు.భారీ వర్షాల వల్ల కూలిన ఇండ్ల ను రెవెన్యూ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారు.భారీ వర్షాల వల్ల వరి నాట్ల మడులు పూర్తిగా నిండా మునిగాయి. మరి కొంత నాట్లు వర్షానికి కొట్టుకపోయాయి.

స్తంభించిన రాకపోకలు

నంగునూరు మండలం దర్గపల్లి శివారులో చెక్ డ్యాంపై కల్వర్టు పనులు కొనసాగుతున్నాయి. దర్గపల్లి నుంచి చిన్న కోడూరు మండలానికి వెళ్ళేందుకు తాత్కాలికంగా పైపులు వేసి రోడ్డు వేశారు. వర్షాలకు ఆ రోడ్డు తెగిపోయింది. దీంతో ఆ మార్గం గుండా వెళ్ళేందుకు వీలు లేకుండా పోయింది. పెద్ద వాగుపై నాలుగు చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఖాతా-జాలపల్లి, ఘనపూర్-నంగునూరు, అక్కెనపల్లి-నంగునూరు, అక్కెనపల్లి-బస్వాపూర్ వంతెనల పై నుండి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ఆయా మార్గాల్లో రాకపోకలు నిలిపివేశారు.

పెద్ద వాగుపై ఉన్న తొమ్మిది చెక్ డ్యాంలు నిండి ఉధృతంగా ప్రవహిస్తున్నాయి.దీంతో పెద్ద వాగు జలకళ సంతరించుకుంటుంది. ఎటూ చూసినా నీళ్ళే నీళ్ళు కనబడుతున్నాయి. పెద్ద వాగు ఉధృతంగా ప్రవహించడంతో నాల్గోసారి కోహెడ మండలం బస్వాపూర్ గ్రామ సరిహద్దుల్లో మోయతుమ్మద వాగుపై రాకపోకలు నిలిచిపోయాయి. సముద్రాల క్రాసింగ్ నుంచి గట్లమల్యాల మీదుగా వచ్చే వాహనాలు నిలిచిపోయాయి. నంగునూరు మండలంలోని అక్కెనపల్లి పెద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో వరంగల్, హుస్నాబాద్, హుజురాబాద్ నుంచి వచ్చే బస్సుల రాకపోకలు నిలిచిపోయాయి.ఉమ్మడి మెదక్, వరంగల్ జిల్లాల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం నంగునూరు తహశీల్దార్ సరిత, సిద్దిపేట ఏసీపీ మధు, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీనివాస్, రాజగోపాల్ పేట ఎస్సై ఎం.డీ ఆసీఫ్, తదితరులు వాగు పరివాహక ప్రాంతాల్లో పర్యటించి అప్రమత్తం చేశారు. సిద్దిపేట నుంచి వాగవతలి గ్రామాలకు వెళ్ళే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మండల స్పెషల్ అధికారి జాడెక్కడ....?

నవతెలంగాణ-మద్దూరు

రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న మండల స్పెషల్ అధికారి మాత్రం ప్రజా సమస్యలు పట్టించుకోకుండా నిమ్మకు నిరతనట్లు వ్యవహరిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మద్దూరు దూల్మిట్ట మండలాలకు ప్రత్యేక అధికారిగా ఏడిఏ రాధికను ప్రభుత్వం నియమించింది. వర్షాకాలంలో మండలంలో ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల స్పెషల్ అధికారి. గ్రామ స్పెషల్ అధికారులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలి. ఎక్కడ ప్రత్యేక సమావేశాలు నిర్వహించిన దాఖలాలు కనిపించలేదు. వర్షాకాలంలో గ్రామాలలో అధికారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చిన దాఖలాలు లేవు ఎక్కడ కనిపించలేదని ప్రజలు తెలిపారు.సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం మండలానికి ఒక ప్రత్యేక అధికారిని. గ్రామానికి ఒక మండల స్థాయి అధికారిని. ప్రత్యేక అధికారిగా నియమించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు గ్రామాలలో కొంతమంది ప్రత్యేక అధికారులు పర్యటించిన దాఖలాలు లేవు. మండల ప్రత్యేక అధికారి ఒక్కసారి కూడా అధికారులతో సమీక్షించిన పాపాన పోలేదు ప్రజా సమస్యలు పట్టించుకోని ప్రత్యేక అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

కళాకారుడు సారంగపాణి జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలి

- సిఎం కు జానపద గాయకులు గడిపె మల్లేశ్ విజ్ఞప్తి



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ప్రపంచం గర్వించదగ్గ జానపద సామాజిక చైతన్య గీతాలు రచనలుచేసి మధురాతి మధురంగా ఆలపించి, పలు సినిమాలకు సంగీతం అందించిన దివంగత సినీ జానపద గాయకులు దీకొండ సారంగపాణి జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని జానపద గాయకులు గడిపే మల్లేష్ సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం సారంగపాణి 22వ వర్ధంతి సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు బ్రెడ్లను రోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గడిపె మల్లేశ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ప్రజలను చైతన్యం చేస్తున్న జానపద కళాకారులను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కవి మెరే బాలమురారీ, గూడ పద్మ కళా, అయిలేని మల్లారెడ్డి, అయిలేని సంజీవరెడ్డి, గురుక బాపురాజు, అంబాల ప్రవీణ్, ఎగ్గోజు సుదర్శన్ చారి,గురుక సేవ సాయి, బిస శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వర్షంలో ప్రయాణం చేయరాదు



నవతెలంగాణ -సిద్దిపేటరూరల్

వర్షంలో ప్రజలు ప్రయాణం చేయరాదని ఎస్సై అపూర్వ రెడ్డి అన్నారు. ఆదివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని తోర్నాల నుంచి రావురుకులకు వెళ్లే దారిలో రోడ్డుమీద వర్షం కారణంగా చెట్టు విరిగిపడింది దీంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందని స్థానికులు గమనించి పోలీస్ శాఖకు తెలపడంతో వెంటనే ఎస్ఐ అపూర్వ రెడ్డి తమ సిబ్బందితో కలిసి గ్రామానికి వెళ్లి గ్రామస్తుల సహాయంతో రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్టును తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లాలని సూచించారు. మండలంలో ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పోలీస్ శాఖకు తెలపాలని సూచించారు.

పిడుగుపాటుకు గేదే మృత్యువాత..



నవతెలంగాణ-బెజ్జంకి

ఉరుములతో కురిసిన వర్షానికి వ్యవసాయ సాగు పోలం వద్ద ఆదివారం పిడుగుపాటుకు గురై గేదే మృత్యువాత పడినట్టు మండల కేంద్రానికి చెందిన రైతు బోనగం శేషు అవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.50 వేల విలువైన గేదే మృత్యువాత పడిందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు విజ్ఞప్తి చేశాడు.

రైతు రుణమాఫీ ఓర్వలేక ప్రతిపక్షాల విమర్శలు



నవ తెలంగాణ- గజ్వేల్ : కాంగ్రెస్ ప్రభుత్వం రైతన్నల సంక్షేమం కోసం రెండు లక్షల రుణమాఫీ చేస్తే ప్రతిపక్షాలు చూసి ఓర్వలేక పోతున్నాయని రైతులను రెచ్చగొట్టడం తగదని గజ్వేల్ మండలం కాంగ్రెస్ నాయకులు గజ్వేల్ మహేష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే తప్పదన్నారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీల మేరకు ఏకకాలంలో రూ. 2 లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ నిబంధన మేరకు రైతు రుణమాఫీ చేసి తీరుతామని కొంతమందికి సాంకేతిక లోపాల వల్ల జరగలేదని వారికి కూడా రుణమాఫీ చేసి తీరుతామన్నారు. గతంలో వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి హాయంలో ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మరో మారు రైతును ఆదుకోవాలని లక్ష్యంతో రెండు లక్షల రైతు రుణమాఫీ ఈ ప్రభుత్వం చేపట్టిందన్నారు. తెలంగాణలో ప్రతిపక్షాలను నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు.

మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు



నవ తెలంగాణ- గజ్వేల్ : శ్రావణమాసం మాస శివరాత్రి సందర్భంగా ఆదివారం సిద్దిపేటలోని మార్కండేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివుని ఆజ్ఞ లేనిదే చీమైన కుట్టదన్నారు. అల్పాయుష్కుడు ఐన మార్కండేయుడు ఓం నమఃశివాయ పంచాక్షరీ మంత్రాన్ని అనునిత్యం స్మరించడం వల్ల చిరంజీవితత్వాన్ని పొందారన్నారు. ఆలయ అర్చకులు, వేద పండితులు మలిపేద్ది నాగేందర్ పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచాలి
చైర్ పర్సన్‌కు కార్మికుల వినతి



నవతెలంగాణ - తూప్రాన్

తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులు,శానిటేషన్ వర్కర్స్ తమకు వేతనాలను సరిపోవడంలేదని, తమ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా తమని రెగ్యులరైజ్ చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ కు పారిశుద్ధ్య కార్మికులు వినతిపత్రాన్ని సమర్పించినారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు, సీఎం దృష్టికి తీసుకెళ్లానని చైర్‌పర్సణ్ కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, జిన్న భగవాన్ రెడ్డి,మున్సిపల్ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న చెక్ డ్యామ్ లు

నవతెలంగాణ -నంగునూరు : శనివారం నుంచి కురుస్తున్న వర్షాలతో అక్కెనపల్లి పెద్ద వాగుపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజి మంత్రి హరీశ్ రావు లు నిర్మించిన చెక్ డ్యామ్ లు అన్ని పొంగిపొర్లుతున్నాయని మాజి ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ మాట్లాడుతూ భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో హర్షం వ్యక్తం చేశారు . రైతులు వ్యవసాయ బావుల వద్ద కరెంటు. స్తంభాలను కానీ వైర్లను తాకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ప్రజలు అవసరం ఐతే తప్ప ఇండ్ల నుంచి బయటకు రాకూడదని, ఏవైనా ప్రమాదాలు జరిగినట్లయితే రెవెన్యూ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు వెంటనే సమాచారం అందించాలని, శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు,ఈ వర్ష కాలంలో ప్రారంభంలో వర్షాలు పడకున్న నిన్నటి నుండి సమృద్ధిగా కురుస్తున్నాయని అన్నారు, ఖాతా, ఘనపూర్, అక్కనపల్లి పెద్దవాగుపై ఏడు చెక్ డ్యామ్ లు నిర్మించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు, మాజీ మంత్రి హరీశ్ రావులకు మండల రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వానల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నంగునూరు

వానల వల్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంగునూరు మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు.రాగల రెండు మూడు రోజులు వర్షాలు కురిసే సూచన ఉందని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డ్రైనేజీ కాలువలు, చెరువులు, వాగులు, కుంటల వద్దకు ప్రజలు వెళ్లకూడదని పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా ఇనుప స్థంభాలు పరికరాలు ఉంటే పిల్లలు వాటిని ముట్టుకోకూడదని చెప్పారు.రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ వైర్లు వంటివి రైతులు తాకకుండా ఉండాలని, చిన్నపిల్లలు బయటికి వెళ్లకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. ఉరుములు, మెరుపులు వచ్చే క్రమంలో రైతులు చెట్ల కింద ఉండకూడదని, ముఖ్యంగా లోతట్టు ప్రాంత ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే రాజగోపాల్ పేట పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

రెవెన్యూ డివిజన్‌లో కంట్రోల్ రూమ్

ఆర్డిఓ జయచంద్రా రెడ్డి

నవతెలంగాణ - తూప్రాన్ : భారీ వర్షాలు పడుతున్నందున రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రాంతాలకు ఆర్డిఓ జయచంద్రా రెడ్డి కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. తూప్రాన్ రెవెన్యూ డివిజన్ పరిధిలో భారీ వర్షాల ప్రభావంతో ఏదైనా సమస్య ఏర్పడితే పి. లక్ష్మణ్ రావు 8500304204, ఎం.నర్సింలు 9885831550, ఎం.శ్రీనివాస్ 9493937443, బి.ప్రభుదాస్ 95 428 41 083, ఆర్.నాగరాజు 8096 446677, ఎల్.యాదగిరి 98856 90475 గల నంబర్లలో సంప్రదించాలని ఆర్డిఓ జయచంద్రారెడ్డి కోరారు. ....

అధిక వర్షాలకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-మర్కుక్

ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాలకు మండల రైతులకు తగు జాగ్రత్తలు వహించాలని మండల వ్యవసాయ అధికారి డా. టి నాగేందర్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఆదివారం కురిసిన వరి పొలాల్లో , మొక్కజొన్న, ప్రత్తి మొక్కల సాళ్ళ మధ్య నీరు నిలవకుండా బయటకు పోయేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధిక వర్షాల వలన పత్తి మొక్కలు పసుపు రంగులోనికి మారే అవకాశం ఉందని, అధిగమించడానికి మొక్క వయసును బట్టి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ లేదా 19.19.19 లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. పంట ఎదుగుదలను పెంచడానికి వర్షాలు తగ్గిన వెంటనే 25 కిలోల యూరియా 10 కిలోల పొటాష్ ఎరువులను మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలన్నారు. అధిక తేమ వల్ల పత్తి మొక్కలకు వేరుకుళ్ళు తెగులు సోకడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీని నివారణకు 3 గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా ఒక గ్రామం కార్బండజిమ్ లీటర్ నీటికి కలిపి ఆ ద్రావణాన్ని తెగులు సోకిన మొక్కల పాదుల చుట్టూ నేలపై వారం వ్యవధిలో రెండు సార్లు పోయాలన్నారు. ఈ సమయంలో మొక్క జొన్నలో అధిక తేమ వలన భాస్వరం లోపం ఏర్పడి మొక్కలన్ని ఊదారంగులోకి మారే అవకాశం ఉంటుందని, వర్షాలు నిలిచిన తర్వాత పొటాషియం నైట్రేట్ లేదా 19-19-19, 10 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్కలపై పిచికారి చేయాలన్నారు. వర్షాలు పూర్తిగా ఆగిన తర్వాత అదనపు మోతాదుగా ఎకరాకు 20-25 కిలోల యూరియా, 15 నుండి 20 కిలోల మూరేట ఆఫ్ పొటాష్ ను అందజేయాలన్నారు.. కత్తెర పురుగు సమస్య ఎక్కువగా ఉంటే క్లోరంట్రానిలిప్రోల్ 0.4 మి.లీ లేదా స్పైనటోరం 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి ఆకుల సుడులు తడిచేలా పిచికారి చేయాలన్నారు. వర్షాలకు వరి నాటు వేసిన పొలాలు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే ఆ పొలాలను దమ్ము చేసి మళ్లీ స్వల్పకాలిక రకాలను ఎంచుకొని నేరుగా విత్తుకోవాలన్నారు. చల్లటి వాతావరణం లో అగ్గి తెగులు సోకే



అవకాశం ఉందని, దీని నివారణకు ట్రైసైక్లోజోల్ మానుకోజెబ్ 2.5 గ్రాములు లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ఆయిల్ పామ్ తోటలలో మొక్కల మొదట్లో నీరు లేకుండా మురుగు కాలువల ద్వారా తీసివేయాలన్నారు.ఆకు తెలు మరియు మొవ్వు కుళ్ళ నివారణకు క్లోరోపైరిఫాస్ 50 ఈసి 1.5 మీ.లి , కార్బెండజిమ్ 1.5 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి

నవ తెలంగాణ-గజ్వేల్ : రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వాళ్ళ మున్సిపల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి గుప్తా అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న వేల, ఇంకా రెండు మూడు రోజులు భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ అధికారులు సూచించారని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి రాజమౌళి గుప్తా అన్నారు. ప్రజలందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా కరెంటు స్తంభాలను తాకరాదు, అలాగే ఇంటిలో కూడా చేతులతో కరెంటు వస్తువులను ముటుకోరాదు అని, వర్షం పడుతున్నప్పుడు చెట్ల కింద నిలబడకూడదు అని అన్నారు. భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో చిన్నారులు మరియు వృద్ధులను జాగ్రత్త చూసుకోవాలని సూచించారు. తాత్కాలింగా నిర్మాణాలు లేదా ప్రమాదకర ఇండ్లలో, ఉండకూడదని వారు అన్నారు. ఒకవేళ పునరావసం అవసరమైతే బంధువుల ఇండ్లలో ఉండాలని, ఒకవేళ ఏ వసతి లేనట్టుయితే చుట్టుపక్కన ఉన్న ప్రభుత్వ భవనాలలో పునః నివాసం కల్పించడానికి మా మున్సిపల్ సిద్ధంగా ఉందని తెలియజేసారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అత్యవసర పని ఉంటే తప్ప ప్రజలు ఎవరు కూడా బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు . మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంట్లో వేడి చేసిన నీటిని త్రాగాలని అన్నారు. ఎవరికైన ఎటువంటి సమస్య ఉంటే కింద తెలియచేసిన అత్యవసర సంప్రదింపు నెంబర్ కు ఫోన్ చేయగలరని కోరారు.

ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం సున్నా

15 వార్డులో పడకేసిన పారిశుద్యం.
మురికి కాలువలు శుభ్రం చేయని వైనం
ఈ భారీ వర్షాలకు ఇండలోకి మురుగు నీరు.



నవతెలంగాణ-గజ్వేల్ రూరల్

పచ్చదనం సచ్చదనంలో భాగంగా ప్రజ్ఞాపూర్ 15వ వార్డులో పరిశుభ్రత ఎక్కడ కనిపించలేదని వార్డుకు చెందిన ఎల్ల బాబు ఆరోపించారు. ఆదివారం ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మురికి కాలువ నుండి ఇండ్లలోకి నీరు వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అధికారులకు మున్సిపల్ కౌన్సిలర్ మెట్టయ్యకు గల్లీ గురించి మొరపెట్టుకున్నామన్నారు. వార్డులోని గణపతి టెంపుల్ వెనుక గల్లి లో ఎలాంటి పరిశుభ్రత కనిపించలేదన్నారు. పచ్చదనం సచ్చదనంలో భాగంగా మురుగు కాలువను శుభ్రం చేయకుండా అలాగే వదిలేసారన్నారు.ఈ మురుగు కాలువ వల్ల ఎన్నో అనర్ధాలు వచ్చే అవకాశం ఉందని చెప్పామన్నారు. కాలనీవాసులు పాలకులకు అధికారులకు వివరించిన ఫలితం లేకపోయిందన్నారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం వచ్చిన నాయకులు కాలనీలోని గల్లీలపై ఎలాంటి దృష్టి సారించలేదన్నారు. భారీ వర్షం కారణంగా మురుగునీరు ఇంట్లోకి రావడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. ఈ మురుగునీటి నిల్వ వల్ల దోమలు అధికమై అనారోగ్యాల పాలవుతామని పేర్కొన్నారు. ఇప్పటికైనా కౌన్సిలర్ అధికారులు చొరవ తీసుకొని వెంటనే మురుగు కాలువను మరమ్మత్తులు చేయించి వాడుకలోకి తీసుకురావాలని కోరారు.



రాష్ట్ర ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిని కలిసిన జిల్లా కార్యదర్శి



నవ తెలంగాణ-కొండపాక

తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా ఎన్నికైన వెంకటస్వామిని సిద్దిపేట జిల్లా ఎన్ఎస్‌యుఐ కార్యదర్శి కొమ్ము బానుచందర్ ఆదివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో ఎన్ఎస్‌యుఐని బలోపేతం చేయాలని సూచించినట్టు భానుచందర్ తెలిపారు.

అలుగు పారుతున్న చెరువులు.. అప్రమత్తమైన అధికారులు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో గల స్థానిక అక్కమ్మ చెరువు భారీ వర్షాలకు అలుగు పారుతున్నది. అలాగే మండల పరిధిలోని వావిలాల జంగంపేట గ్రామాల మధ్య వర్షాల నేపథ్యంలో స్థానిక పీర్ల చెరువు అలుగు పారడంతో అధికార యంత్రాంగం అధికారులు తగిన చర్యలు తీసుకున్నారు. వావిలాల పీర్లచెరువును, ఊట్ల గ్రామంలో గల పెద్ద చెరువును తూము అలుగు ప్రాంతాలను జిన్నారం తాసిల్దార్ బిక్షపతి, ఇరిగేషన్ దిలీప్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ వావిలాల ఊట్ల గ్రామస్తులు పరిశీలిం చారు. ఊట్ల గ్రామంలో పెద్ద చెరువు అలుగు తూముకు సంబం ధించిన మరమ్మత్తులను వెంటనే చేపట్టాలని ఊట్ల గ్రామం మత్స్య శాఖ అధ్యక్షులు సుంకరబోయిన మహేష్, సూర్యనా రాయణ బృందం అధికారుల దృష్టికి తీసుకురాగా తక్షణ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిన్నారం తాసిల్దార్ బిక్షపతి ప్రజలకు సూచించారు.



జిన్నారం మండల పరిధిలోని బొల్లారం మున్సిపల్ ప్రాంతంలో వర్షాల కారణంగా మల్లన్న బస్తి నుంచి ముందు జాగ్రత్తగా 135 మంది సభ్యులను సూర్యదేవర ఫంక్షన్ హాల్‌కు తరలించి పునరావసం, మంచినీరు ఆహార సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఆదివారం రోజు జిన్నారం మండలంలో దాదాపు జనం పూర్తిగా ఇళ్లకే పరిమిత మయ్యారు. రెవిన్యూ పోలీసు ఇరిగేషన్ పంచాయతీరాజ్ విద్యుత్తు వైద్య శాఖల అధికార యంత్రాంగం తో పాటుగా వివిధ శాఖల అధికారులు ప్రజలకు పలు సూచనలు చేస్తూ అవసరమైన చర్యలను చేపట్టారు.